# చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
ఆదివారం 26 ఏప్రిల్ 2026
పేజీలు : 8

# 12వ జేబీసీసీఐ ఏర్పాటుకు మార్గం సుగమం కావాలనే ఆశలు

## మూడు ప్రధాన అవరోధాలు తొలగితే బొగ్గుగని కార్మికులకు శుభవార్త

బొగ్గు పరిశ్రమ కోసం ఉమ్మడి ద్విపక్ష కమిటీ ( జేబీసీసీఐ ) బొగ్గు పరిశ్రమలో ఎంతో కీలకమైనది. ఈ కమిటీ ద్వారానే దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని కార్మికుల వేతనాలు ఎంతమేరకు పెంచాలి,ఇతర అలవేన్సులను ఎంత మేరకు పెంచాలన్నది డిసైడ్ చేస్తుంది .1,జూలై,2026 నుంచి వేతనాలను పెంచే 12వ వేతనాల ను పెంచే వేతన ఒప్పంద కమిటీ ని ప్రభుత్వం ,కోల్ ఇండియా యాజమాన్యం ఇంత వరకు ఏర్పాటు చేయలేదు . ప్రతి వేతన ఒప్పంద కల పరిమితి అయిదు ఏళ్ల పాటు ఉంటుంది . ప్రస్తుతం అమలులో ఉన్న 11 వ వేతన ఒప్పందం 30, జూన్,2026 తో కాలపరిమితి ముగుస్తుంది .జాయింట్ బైపార్తిఎట్ కమిటి ఫర్ ది కో ల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ )ఏర్పాటు పై ఇప్పటికీ స్పష్టత రాకపోయినా, త్వరగా సమయానికి కమిటీ ఏర్పడి కార్మికులకు మంచి వార్త అందుతుందనే ఆశలు కార్మికుల్లో పెరుగుతున్నాయి.



# తమ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తాము



గుర్తింపు సంఘం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీరాంపూర్ జీఎంకార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధ్యక్షతన స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు.మార్చి నెలలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత సమావేశంలో ప్రస్తావించిన అంశాల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ఇప్పటికే పరిష్కరించబడిన సమస్యల వివరాలను గుర్తింపు సంఘం ప్రతినిధులకు తెలియజేశారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ధృవపత్రాల పంపిణీ కార్యక్రమానికి కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్యలతో కలిసి హాజరై లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడు తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడమే లక్ష్యంగా ఉన్నాయని తెలిపారు. ప్రజల ఆలోచన విధానంలో మార్పు రావాలని, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు విద్య, వైద్య రంగాలలో మాత్రం ప్రైవేటు సంస్థల వైపు మొగ్గు చూపడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ అనేక చర్యలు చేపడుతోందని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీ బాధ్యతను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగస్వామ్యమైన ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్ సంస్థ ప్రతినిధి లింగమూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పి.డి. సుభాష్, టి.ఎం.సీలు చంద్రయ్య, శ్రీధర్, శిక్షణ నిర్వాహకురాలు ఫర్హాన నాజ్, స్కిల్ ఇంచార్జ్ శబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# తమ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తాము

## శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** గుర్తింపు సంఘం ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శుక్రవారం శ్రీరాంపూర్ జీఎంకార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధ్యక్షతన స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించారు. మార్చి నెలలో జరిగిన స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు. గత సమావేశంలో ప్రస్తావించిన అంశాల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, ఇప్పటికే పరిష్కరించబడిన సమస్యల వివరాలను గుర్తింపు సంఘం ప్రతినిధులకు తెలియజేశారు. తమ పరిధిలో పరిష్కరించ గల అంశాలను ఎక్కువగా పూర్తిచేశామని, కార్పొరేట్ స్థాయిలో పరిష్కారం కావాల్సిన అంశాలను అనుమతులతో త్వరలోనే పూర్తి చేస్తామని జీఎం తెలిపారు. ఏప్రిల్ నెల స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఏరియా పరిధిలోని గనుల్లో ఉద్యోగుల సౌకర్యాల కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలను ఏఐటీయూసీ గుర్తింపు సంఘం ప్రతినిధులు జీఎం దృష్టికి తీసుకు వచ్చారు. రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యంగా అవసరమై న పనిముట్లు, యంత్రాల సమీకరణతో పాటు గనులలో ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలపై వివరించారు. ఉద్యోగుల పదోన్నతులు, హెచ్పీఎల్ఆర్ఎస్ పథకం వడ్డీ చెల్లింపుల్లో జాప్యం లేకుండా చూడాలని కోరారు. అదనంగా, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన కాలనీలు, క్వార్టర్లలో మౌలిక సదుపాయాల మెరుగుదల, డిస్పెన్సరీలలో అవసరమైన వసతుల కల్పనపై ప్రతిపాదనలు సమర్పించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవడంలో సంస్థ కట్టుబడి ఉందని తెలిపారు. ఉద్యోగులు, కార్మిక సంఘాలు నాణ్యమైన ఉత్పత్తి ద్వారా సంస్థ అభివృద్ధి, దీర్ఘకాలిక మనుగడకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఎస్ఓ టూ జీఎం ఎన్. సత్యనారాయణ, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, డీజీఎం (సివిల్) కె. ఆనంద్ కుమార్, ఏరియా ఇంజనీర్ టీ. రమణ రావు, సీనియర్ పీఓ ప్రశాంత్, వివిధ గనుల ఏజెంట్లు, విభాగాధిపతులు, అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఈ నెల 27న ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల సమస్యలపై ప్రభుత్వం ఈ నెల 27 న హైదరాబాద్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో, అదే రోజున మంచిర్యాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు. మే 4వ తేదీ సోమవారం నుంచి ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించ బడుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఎనిమిది రోజుల తర్వాత గోదావరిలో శవమై తేలిన మల్లేష్



**జన్నారం, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** ఎనిమిది రోజుల క్రితం జన్నారం మండలం తిమ్మాపూర్ గోదావరి పరిసరాల్లో అదృశ్యమైన గూడ మల్లేష్ మృతదేహం శనివారం దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి ప్రాంతంలో లభ్యమైంది. దండేపల్లి మండలం నాగసముద్రానికి చెందిన గూడ మల్లేష్ ఈ నెల 16న రాత్రి తిమ్మాపూర్‌లో పేకాడుతుండగా పోలీసులు అనుకొని పారిపోయి అదృశ్యమయ్యాడు. అప్పటి నుంచి పోలీసులు, కుటుంబసభ్యులు డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలతో గాలింపు చేపట్టారు. శనివారం గుడిరేవు వద్ద గోదావరిలో శవమై తేలడంతో కుటుంబసభ్యులు మల్లేష్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. మల్లేష్ మరణంపై వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అనుముకున్నాయి.

## కవ్వాల్‌లో పిచ్చి కుక్క స్వైరవిహారం:

**ఆవులు, దూడపై దాడి, గ్రామస్తులకు హెచ్చరిక**



**జన్నారం, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి)** కవ్వాల్ గ్రామంలో శని వారం ఉదయం నుంచి ఒక పిచ్చి కుక్క స్వైరవిహారం చేస్తోంది. ఇప్పటికే ఒక చిన్న ఆవు దూడతో పాటు సుమారు ఐదు ఆవులపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులంతా అప్రమత్తంగా ఉండాలని గ్రామ పెద్దలు హెచ్చరిక జారీ చేశారు. ముఖ్యంగా చిన్న పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దని సూచించారు. వీధుల్లో తిరిగేటప్పుడు, పొలం పనులకు వెళ్లేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ విషయాన్ని గ్రామంలోని అందరికీ తెలియజేసి, గ్రామస్తుల మరియు పశువుల రక్షణ కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పిచ్చి కుక్క కనిపిస్తే వెంటనే గ్రామ పంచాయతీ లేదా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# 12వ జేబీసీసీఐ ఏర్పాటుకు మార్గం సుగమం కావాలనే ఆశలు

## మూడు ప్రధాన అవరోధాలు తొలగితే బొగ్గుగని కార్మికులకు శుభవార్త

**మంచిర్యాల,25, ఏప్రిల్ (ప్రజాజ్యోతి):** బొగ్గు పరిశ్రమ కోసం ఉమ్మడి ద్విపక్ష కమిటీ ( జేబీసీసీఐ ) బొగ్గు పరిశ్రమలో ఎంతో కీలకమైనది. ఈ కమిటీ ద్వారానే దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గుగని కార్మికుల వేతనాలు ఎంతమేరకు పెంచాలి,ఇతర అలవేన్సులను ఎంత మేరకు పెంచాలన్నది డిసైడ్ చేస్తుంది .1,జూలై,2026 నుంచి వేతనాలను పెంచే 12వ వేతనాల ను పెంచే వేతన ఒప్పంద కమిటీ ని ప్రభుత్వం ,కోల్ ఇండియా యాజమాన్యం ఇంత వరకు ఏర్పాటు చేయలేదు . ప్రతి వేతన ఒప్పంద కల పరిమితి అయిదు ఏళ్ల పాటు ఉంటుంది . ప్రస్తుతం అమలులో ఉన్న 11 వ వేతన ఒప్పందం 30, జూన్,2026 తో కాలపరిమితి ముగుస్తుంది .జాయింట్ బైపార్టిఎట్ కమిటి ఫర్ ది కో ల్ ఇండస్ట్రీ (జేబీసీసీఐ )ఏర్పాటు పై ఇప్పటికీ స్పష్టత రాకపోయినా, త్వరగా సమయానికి కమిటీ ఏర్పడి కార్మికులకు మంచి వార్త అందుతుందనే ఆశలు కార్మికుల్లో పెరుగుతున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న 11వ వేతన ఒప్పందం 1 జూలై 2021 నుంచి 30 జూన్ 2026 వరకు కొనసాగుతోంది. కొత్త 12వ వేతన ఒప్పందం 1 జూలై 2026 నుంచి అమలులోకి రావాల్సి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ వేతన ఒప్పందం ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సిఐటియు, బీఎంఎస్, హెచ్ఎంఎస్ వంటి జాతీయ కార్మిక సంఘాలు, కోల్ ఇండియా యాజమాన్యం కలిసి చర్చల ద్వారా కుదుర్చుకోవాల్సి ఉంటుంది. అందుకు ముందు జేబీసీసీఐ కమిటీ ఏర్పాటు కీలకం. అయితే, ప్రస్తుతం మూడు ప్రధాన అవరోధాలు ఈ ప్రక్రియను ప్రభావితం చేస్తున్నాయని తెలుస్తోంది .అవి కోర్టులో పెండింగ్‌లో ఉన్న వేతన వివాదం, డీపీఈ మార్గదర్శకాలపై స్పష్టత లేమి, మరియు లేబర్ కోడ్ అమలుపై అనిశ్చితి వంటి అంశాలు ప్రధానంగా ఉన్నాయి. వేతన అసమానతలపై దాఖలైన కేసులో 2023 ఆగస్టు 29న హైకోర్టు సింగిల్ బెంచ్ 11వ జేబీసీసీఐను రద్దు చేసినప్పటికీ, అక్టోబర్‌లో డబుల్ బెంచ్ ఆ ఉత్తర్వుపై స్టే విధించింది. ఈ కేసు ఇంకా తుది తీర్పు కోసం ఎదురుచూస్తోంది. ఇక డీపీఈ 2017 మార్గదర్శకాలలోని కొన్ని కీలక అంశాలపై స్పష్టత రాకపోవడం కూడా కొత్త కమిటీ ఏర్పాటుకు ఆటంకంగా మారింది. అదేవిధంగా ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్–2020 అమలు విషయంలోనూ ఇంకా అనేక సందేహాలు నెలకొన్నాయి. అయితే, నిపుణుల అభిప్రాయం ప్రకారం ఈ మూడు అవరోధాలపై త్వరలోనే స్పష్టత వచ్చే



అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు, కోర్టు తీర్పు, మరియు లేబర్ కోడ్ అమలుపై క్లారిటీ వచ్చిన వెంటనే 12వ జేబీసీసీఐ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడే అవకాశం ఉంది. దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలైన సింగరేణి కాలరీస్ లిమిటెడ్, ఎంఈసీఎల్ మరియు ఇతర సంస్థల యాజమాన్యాలు, కోల్ ఇండియా మధ్య చర్చలు జరిగి వేతన ఒప్పందం కుదిరిన తర్వాత కొత్త వేతనాలు అమల్లోకి వస్తాయి. ఇందులో బేసిక్ పే, ఇన్‌క్రిమెంట్లు, డిఏ, ఇతర అలవెన్సులపై సమగ్రంగా చర్చించి ఒప్పందం కుదురుతుంది. మొత్తంగా చూస్తే, కొన్ని సాంకేతిక మరియు చట్టపరమైన అవరోధాలు ఉన్నప్పటికీ, వాటిని అధిగమించే దిశగా చర్యలు జరుగుతున్నాయి. సమయానికి 12వ జేబీసీసీఐ ఏర్పాటు జరిగితే బొగ్గు గని కార్మికులకు ఇది ఒక మంచి శుభవార్తగా నిలుస్తుందని భావిస్తున్నారు. మరి ఎప్పటి లోగా వేతన ఒప్పంద కమిటీ ఏర్పాటు అయ్యేను ..? ఎప్పుడు తమ వేతనాలు ,అలవేన్ను పెరిగెనో అని బొగ్గు గని కార్మికులైన వేతన జీవులు ఆశగా ఎదురు చూస్తున్నారు .

**12వ జేబీసీసీఐ కమిటీని ఏర్పాటు చేయాలి :**

కాగా బొగ్గు గని కార్మికులైన వేతన జీవులు ఆశగా ఎదురు చూస్తున్న వేతనాలు నిర్ణయము చేసే 12వ జేబీసీసీఐ కమిటీని ఏర్పాటు చేయాలని సింగరేణిలో ఉన్న జాతెయ కార్మిక సంఘాలైన ఎ ఐ టి యు సి , ఐ ఎన్ టి యు సి, సి ఐ టి యు ,ఎచ్ ఎం ఎస్ లకు చెందిన నాయకులు డిమాండ్ చేస్తున్నారు.పస్తుతం కంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వములో తెలంగాణాకు చెందిన జి .కిషన్ రెడ్డి క్యాబి హోదాలో కేంద్ర బొగ్గు గనుల మంత్రిగా కొనసాగుతున్నారు. కాబట్టి త్వరగానే కమిటీ ఏర్పాటు అయ్యేలా మంత్రి చొరవ తీసుకోవాలని సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు .

## సింగరేణి ఆస్తుల పరిరక్షణలో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకం

### విధుల్లో అప్రమత్తంగా ఉండాలి
### శ్రీరాంపూర్ జీఎం మునిగంటి శ్రీనివాస్




**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):**సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, విధుల్లో ఎల్లప్పు డూ అప్రమత్తంగా ఉండాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తూ విమర్శలకు తావివ్వకుండా సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. మంచిర్యాల జిల్లా శ్రీ రాంపూర్‌లోని ఎస్ అండ్ పి సి కార్యాలయంలో శనివారం నిర్వహిం చిన కార్యక్రమంలో, అత్యధిక పనిదినాలు పూర్తి చేసిన ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిని అభినందిస్తూ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆగస్టు 2025 నుండి మార్చి 31, 2026 వరకు మొత్తం 211 పని దినాల్లో 200కు పైగా డ్యూటీలు చేసిన దాదాపు 50 మంది సిబ్బందిని సన్మానించా రు.సింగరేణి గనులు, కార్యాల యాలు, ఇతర విభాగాల భద్రతతో పాటు విలువైన ఆస్తుల పరిరక్షణ లో ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో సుమారు 170 మంది సెక్యూరిటీ సిబ్బంది మూడు షిఫ్టులలో విధులు నిర్వర్తిస్తున్నారు. అయితే ఇటీవల కొంతమంది విధులకు గైర్హాజరవుతున్న నేపథ్యంలో వారిలో బాధ్యత పెంపొందిం చేందుకు ఈ ప్రోత్సాహక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ స్వయంగా తన సిబ్బందిని ప్రోత్సహిస్తూ బహుమతులు అందజేయడం అభినంద నీయమని జీఎం అ న్నారు. సింగరేణిలో ఇటువంటి చర్యలు అరుదుగా జరుగుతాయని, ఇది ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జీఎం ఎన్. సత్యనారాయణ, సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి, ఆఫీస్ సూపరింటెం డెంట్ ఉప్పు ప్రసాద్, ఇన్స్పెక్టర్ శంకర్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, పిట్ సెక్రటరీ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

-- ఎంపీడీఓ శ్రీపతి బాపురావు



**జైపూర్, ఏప్రిల్ 25: ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని టేకుమట్ల,శెట్టిపల్లి, బెజ్జాల గ్రామ పంచాయతీలను శని వారం మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు సందర్శించారు. ఈ సంద ర్భంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.ఇల్లు మంజూరు పొందిన లబ్ధిదారులు తక్షణమే నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ఆయన సూచించారు. నిర్దిష్ట కాలంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయకపోతే ఆ ఇండ్లు రద్దు అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.అందరూ వేగంగా పనులు పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించారు. అలాగే మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా గ్రామాల్లో శానిటేషన్ పనులను పరిశీలించారు.ఉపాధి హామీ పనులపై కూడా సమీక్ష నిర్వహించి, యాక్టివ్ జాబ్ కార్డులు ఉన్న కూలీలు ఎక్కువ సంఖ్యలో పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలోని పంచాయతీ కార్యదర్శులు కూడా ఉపాధి హామీ పనుల్లో కార్మికుల హాజరు పెంచేలా కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో హౌసింగ్ ఏఈ, పంచాయతీ కార్యదర్శులు శ్రావణి,ఆర్. ప్రతిభ రాణి,ఏ. రమాదేవి తదితరులు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పక్కాగా పూర్తి చేయాలి: అదనపు కలెక్టర్

-ధర్మరావుపేటలో పారిశుధ్యం, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**దండేపల్లి, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** మండలంలోని ధర్మరావుపేట గ్రామ పంచాయతీని శనివారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ముందుగా పారిశుధ్య పనులను పరిశీలించిన ఆయన, గ్రామం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం నర్సరీ, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు, సెగ్రిగేషన్ షెడ్ (చెత్త వేరుచేసే కేంద్రం) పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

**పీఎం–అజయ్ పనుల పరిశీలన:**

పీఎం–అజయ్ పథకం కింద గ్రామంలో ప్రతిపాదించిన సీసీ డ్రైన్లు, సీసీ కల్వర్టులు, తాగునీటి పైప్‌లైన్ల నిర్మాణానికి కేటాయించిన స్థలాలను అదనపు కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి (డిపివో ), మండల ప్రత్యేకాధికారి శ్రీ దుర్గాప్రసాద్ (ఎస్సి కార్పొరేషన్ ఈడీ), పంచాయతీ రాజ్ ఏఈ, మిషన్ భగీరథ, ట్రాన్స్‌కో ఏఈలు, ఏపీఓ మరియు పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు. అలాగే లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చంద్, సర్పంచ్ ధర్మయ్య, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమానికి జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోషణ్ పక్వాడ 8వ విడత కార్యక్రమం ఈనెల 9 నుంచి 23 వరకు నిర్వహించామని తెలిపారు. పిల్లలలో మొదటి ఆరు సంవత్సరాల కాలంలో మెదడు అభివృద్ధి గరిష్ట స్థాయిలో ఉంటుందని, దీనిని ప్రధాన అంశంగా పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చర్యలు చేపట్టామని చెప్పారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి పోషకాహారం అత్యవసర మని, గర్భిణీ స్త్రీలు చిన్నపిల్లలకు సరైన ఆహారం అందించడం ద్వారా ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మించవచ్చన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలల పోషకాహారం పై అవగాహన కార్యక్రమాలను పెంచాలని, తొలి వేయి రోజులలో సరైన పోషణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆటల ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అలాగే పోషణ పంచాయతీలు, సామాజిక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, పిల్లలలో స్క్రీన్ టైమ్ తగ్గించే దిశగా తల్లిదండ్రుల కు మార్గదర్శకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో భాగంగా నలుగురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం, చిన్నారు లకు అక్షరాభ్యాసం, గ్రాడ్యుయేషన్ ధ్రువపత్రాల అందజేత కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా స్థానిక సమాజం, తల్లులు, సంరక్షకులను భాగస్వామ్యం చేస్తూ పోషకాహారం పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ప్రత్యేక ఉప పాలనాధికారి చంద్రకళలతో కలిసి అన్ని మండలాల తహసీల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులతో సోమవారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ శాతాన్ని పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన 2002 ఓటర్ల జాబితాలు సీఈఓ తెలంగాణ అధికారిక వెబ్‌సైట్ ఓటర్ సర్వీస్ పోర్టల్ లో అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా, మండల స్థాయి అధికారులు తమ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు (రెగ్యులర్, ఒప్పంద, పొరుగు సేవలు, దినసరి తదితరులు) మరియు వారి కుటుంబ సభ్యులు తాము నమోదు చేయబడిన పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బూత్ స్థాయి అధికారులను సంప్రదించి 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ధృవీకరించి తొలగింపు లేదా సవరణ చేయాలని సూచించారు. ఒకే నియోజకవర్గంలో చిరునామా మార్చుకున్న ఓటర్లకు నోటీసులు జారీ చేసి సరైన చిరునామాలో నమోదు చేయాలని, ఇతర నియోజకవర్గాలకు మారిన వారి పేర్లను ప్రస్తుత జాబితా నుంచి తొలగించాలని తెలిపారు. జిల్లాలో డబుల్ ఓటర్లను గుర్తించి తొలగించాలని, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దినపత్రికలు, స్థానిక ఛానళ్లలో స్క్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సేకరణ వాహనాల ద్వారా టామ్‌టామ్ ప్రచారం చేపట్టి ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవం తం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.



# సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..

**డీసీసీ అధ్యక్షురాలి ఆధ్వర్యంలో సంబురాలు**

**కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఆత్రం సుగుణక్క**

**ఆసిఫాబాద్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**





**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25** ప్రజా జ్యోతి రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు అనుకూలంగా తీసుకున్న కీలక నిర్ణయాలను స్వాగతిస్తూ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో శుక్రవారం స్థానికంగా సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ నిర్ణయాలకు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో చారిత్రాత్మక మార్పులకు నాంది పలుకుతూ ప్రభుత్వం 11 శాతం పీఆర్సీని ఆమోదించడం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయించడం, ఉద్యోగ సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం వంటి చర్యలు ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయని ఆత్రం సుగుణక్క తెలిపారు. కార్మిక సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికుల దశాబ్దాల కల నెరవేరిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, ఇందిరా ఫెలోషిప్ జిల్లా ఇన్‌చార్జి కోవా ఇందిర, కట్కూర్ భీమ్రావు, సిడమ్ తిరుపతి, మహమ్మద్ సుజాయిత్ ఖాన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలి



**బోథ్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని ఎంపీడీవో ఎల్ రమేష్ పేర్కొన్నారు. ఉపాధి హామీ తనిఖీలలో భాగంగా మండలంలోని కనుగుట్ట, కౌట, సాంగ్వి గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న నిరవధిక సమతల కందకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం త్వరగా పనులకు హాజరై, పని ముగించుకున్న తర్వాత రెండవ ఫోటో దిగాలని సూచించారు. అలాగే పనులను కొలతల ప్రకారం నాణ్యంగా చేయాలని కోరారు. ముఖ్యంగా సాంగ్వి గ్రామంలో కూలీలు తప్పకుండా పనికి వెళ్లాలని, హాజరు దినసరి కూలి మొదలగు వాటిపై వాళ్లకున్న సందేహాలను నివృత్తి చేస్తూ, సోమవారం నుండి జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ తదితర ఏర్పాట్లు చేయాలని సర్పంచ్ లను కోరినట్లుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లు స్వామి, లలిత, ఏపీఓ జగ్దేరావు, ఈసీ మధుకర్, టిఏ నరేష్ ఎఫ్ఏ రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారు ల పై సమగ్రంగా విచారణ జరిపించి అనర్హులను తొలగించాలి

## సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్



**ఖానాపూర్ ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి )** గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులపై సమగ్ర విచారణ జరిపి కన్నా తక్షణమే తొలగించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు ఖానాపూర్ పట్టణంలోని మున్సిపల్ పార్క్‌లో డబుల్ బెడ్ రూమ్ ల బాధితులతో సమావేశం నిర్వహించి శనివారంపలు సమస్యలు చర్చించలు జరిపారు అనంతరం విలేకరుల సమావేశంలో సిపిఐ (ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ ఖానాపూర్ డివిజన్ కార్యదర్శి సునారికారి రాజేష్ మాట్లాడుతూ పట్టణంలో కొమరం భీమ్ చౌరస్తాలో నిర్వహించిన డబుల్ బెడ్ రూమ్ లలో అక్రమాలు జరిగిందని గత రెండు సంవత్సరాల కాలం నుండి బాధితులతో అనేక ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ లో అనర్హులను తొలగించి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాల్సి ఉందని. విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కొంతవరకే లిస్టు పెట్టడం జరిగిందని అవరోపించారు కానీ పూర్తిస్థాయిలో జరగలేదన్నారు. ఈ సమస్యను ఇంకా ఎన్ని రోజులు జాప్యం చేస్తారని, అసలు సమస్య పరిష్కారిస్తారా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉందన్నారు అనర్హుల తొలగింపులో అధికారులకు ముందుకు వెళ్లేలా ఆటంకాలు ఎదురైతే నిజమైన లబ్ధిదారుల నుంచి సెల్ఫ్ అఫిడవిట్ తీసుకొని వారికే ఇళ్లను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాంఅన్నారు ప్రభుత్వాలు పేదల కోసం, అర్హులైన వారికి ఇవ్వాలన్నారు. ఒకవేళ ఈ సమస్య పరిష్కరించకపోతే లబ్ధిదారుల తో కలిసి ఖానాపూర్ తాసిల్దార్ కార్యాలయంలో వంట వార్పులతో అక్కడనే నివాసం ఏర్పాటు చేయవలసిన పరిస్థితి ఉంటుందని రాజేష్ హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ యంత్రాంగం పై ఉందని. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని ఇప్పటికైనా నోటీసుల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. లేనియెడల భవిష్యత్తులో మరిన్ని ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో లిఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం లింగన్న, ఎం సి పి ఐ యు మండల కార్యదర్శి సురేష్, డబుల్ బెడ్ రూమ్ సాధన కమిటీ కన్వీనర్ తోటరాద, లావణ్య, శరీన, గంగోత్రి, మధు, మజీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంపూర్ ఏరియా సమస్యలపై స్ట్రక్చర్ సమావేశానికి వినతిపత్రం



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న వివిధ కార్మిక సమస్యలను ఏప్రిల్ నెలలో జరిగే స్ట్రక్చర్ సమావేశంలో చర్చించాలంటూ గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె. బాజీ సైదా సీఎంకు వినతిపత్రం సమర్పించారు. శనివారం నిర్వహించిన జీఎం కమిటీ స్ట్రక్చర్ సమావేశంలో ప్రస్తావించాల్సిన ముఖ్య అంశాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాంపూర్ ఓసీలో ఉన్న అన్ని హెవీ ఎర్త్ మూవింగ్ యంత్రాలను "ఏ" గ్రేడ్ ఆపరేటర్లు మాత్రమే నడపాలని, అందుకు తగిన విధంగా ఆపరేటర్లను "ఏ" గ్రేడ్‌కు ప్రమోట్ చేయాలని కోరారు. హెచ్‌బీఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ ప్రకారం కార్మికులకు చెల్లించాల్సిన వడ్డీ చెల్లింపులో జాప్యం జరుగుతోందని, కార్పొరేట్ సర్క్యులర్ ప్రకారం ప్రతినెల కమిటీ సమావేశాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. శ్రీరాంపూర్ డివిజన్‌లోని అనేక క్వార్టర్స్ వర్షాకాలంలో లీకేజీ సమస్యతో బాధపడుతున్నాయని, వాటిపై డాంబర్ షీట్లు వేయాలని కోరారు. ఆర్.కె-6 గుడిసెల ప్రాంతానికి నీటి సరఫరా కోసం వేసిన పాత పైప్‌లైన్ దెబ్బతిన్నందున, కొత్త పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే పాత హౌస్ వైరింగ్ కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వెంటనే కొత్త వైరింగ్ చేపట్టాలని కోరారు. ఫస్ట్ ఎయిడ్, గ్యాస్, ఎంఎస్ సర్టిఫికెట్లు కలిగిన అభ్యర్థులను షాట్‌ఫైరర్లుగా నియమించాలని, గనులలో మెటీరియల్ సరఫరా, నాణ్యత నియంత్రణపై ఇంజనీర్లకు అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. స్టోర్స్ మరియు గనుల ఇంజనీర్ల మధ్య సమన్వయం లోపం ఉన్నందున దానిని సరిచేయాల్సిన అవసరం ఉందన్నారు. డిస్పెన్సరీలో వార్డ్ అసిస్టెంట్లకు మొదటి షిఫ్ట్‌లో షెడ్లు కల్పించడంతో పాటు సెక్యూరిటీ గార్డులను మూడు షిఫ్టుల్లో ఏర్పాటు చేయాలని, క్యాజువాలిటీ, ఫిజియోథెరపీ గదుల్లో ఏసీలు ఏర్పాటు చేయాలని, డ్రెస్సింగ్ రూమ్, అంబులెన్స్ డ్రైవర్‌కు ఫెల్టర్, ఓపీ రూమ్‌లో ప్రింటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని గనుల డిపార్ట్‌మెంట్‌లలో కంప్యూటర్లు, ప్రింటర్లు కొరత కారణంగా సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తగిన సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఐకె ఓసీ ఉద్యోగుల కోసం ఉన్న పాత షెడ్లను ఆధునికరించి, కొత్తగా నిర్మించిన షెడ్లను వెంటనే కేటాయించాలని సమావేశంలో కోరినట్లు ఎస్.కె. బాజీ సైదా వివరించారు.

# ఓకే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వయోవృద్ధురాలికి ట్రై సైకిల్

### అందజేసిన అధ్యక్షులు కృష్ణంరాజు



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ ప్రాంత యువకుడు గత కొంతకాలంగా ఓ కే ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీని ద్వారా పేదింటి వారితో పాటు ప్రమాదాల్లోకి గురైన వ్యక్తులకు అనారోగ్య పాలైన కుటుంబాలకు తనకు తోచిన విధంగా నగదు వస్తురుపేనా పెండ్లిలలో పుస్తె మట్టలు బట్టలు బహుకరిస్తారు ఈ దరిమిల ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామంలో గల మచ్చ శంకరవ్వ వయోవృద్ధురాలు నడవలేని పరిస్థితిలో ఉండగా, ఓకే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కృష్ణంరాజు శనివారం సభ్యులతో సింగపూర్ గ్రామానికి వెళ్లి ఆ వృద్ధురాలికి ట్రై సైకిల్ తో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆ గ్రామంలోని గ్రామస్తులు ఓకే ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులన తోపాటు సభ్యులను అభినందించారు

# అటవీ ఉత్పత్తుల కొనుగోలు ప్రారంభం

### జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్



**ఉట్నూర్, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** గిరిజన సహకార సంస్థ (జీసీ సీ) ద్వారా అటవీ ఉత్పత్తుల కొనుగోలు ప్రారంభించామని జీసీసీ డివిజనల్ మేనేజర్ గు డిమళ్ల సందీప్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. ఉ ట్నూరు డివిజనల్ కార్యాల యంలో మేనేజర్లు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో సందీప్ కుమార్ మాట్లాడు తూ గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ద్వారా అటవీ ఉత్పత్తుల సేకరణ ప్రారంభించామని గిరిజనులు, ఆదివాసీలు సేకరించినటువంటి అటవీ ఉత్పత్తులైన ఇప్ప పువ్వు, ఇప్ప పరక, తేనె, మైనం, చింత పండులను జీసీసీ సొసైటీ కార్యాలయాల వద్ద, డిఆర్ డిపోల వద్దకు తీసుకొని వచ్చి విక్రయించాలని కోరారు. ఈ సందర్భంగా మధ్య దళారులను ఆశ్రయించి, తక్కువ ధరకు అమ్మి నష్టపోవద్దని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులు, గిరిజన సహకార సంస్థ మేనేజింగ్ డై రెక్టర్ బి ఎం సంతోష్ ఐఏఎస్ ప్రాజెక్టు అధికారి యువరాజు మర్మాట్ ఐఏఎస్ వారి ఆదే శాల ప్రకారం అటవీ ఉత్పత్తుల కొనుగోలు వెంటనే ప్రారం భించామని ఈ సందర్భంగా సందీప్ కుమార్ తెలిపారు గిరిజనులు, ఆదివాసీలు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని,మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని జీసీసీ డి పోల వద్ద విక్రయించి రశీదు పొందాలని ఈ సందర్భంగా సందీప్ కుమార్ సూచించారు. అనంతరం ఉట్నూర్ జీసీసీ సొసైటీ కార్యాలయంలో సేల్స్ మెన్ తో ఏర్పాటు చేసిన స మావే శంలో సైతం మాట్లాడు తూ క్షేత్ర స్థాయి లో సిబ్బంది పర్యటించాలని, ఆదివాసీలకు, గిరిజనులకు అవగాహన కల్పించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియ ర్ మేనేజర్లు సంతోష్ కుమార్, తారా చంద్, మేనేజర్లు ఇస్తారి, రమేష్, మనోహర్, లక్ష్మణ్, డివిజనల్ ఆఫీస్ సిబ్బంది గులాబ్ సింగ్, లింబరావు, సత్య నారాయణ, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడే జైపాల్ సేవలు అమోఘం లబ్ధిదారుడి నిరీక్షణకు ముగింపు

**సామాజిక కార్యకర్త..**

**కొత్త రేషన్ కార్డు అందజేత**

**గుడిహత్నూర్ ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి) :** ఆయువ కుడు సామాజిక కార్యకర్త.. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలకు నోచుకోలేని లబ్ధిదారులకు నేనున్నానంటూ తనవంతు సహాయం చేస్తూ చేదోడు వాదోడుగా ఉంటూ అండగా నిలుస్తున్నాడు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు అందేలా తనవంతు కృషి చేస్తున్నాడు సామాజిక కార్యకర్త ఆడే జైపాల్. గుడిహత్నూర్ మండలంలోని ఎక్స్ రోడ్ ప్రాంతానికి చెందిన కైలాస్ రోజువారి కూలి పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రేషన్ కార్డు కు అర్హుడే. దానికి సంబంధించిన మార్గదర్శ కాలు తెలియకపోవడంతో గత కొన్ని ఏళ్లుగా రేషన్ కార్డు పొందలేకపోయాడు. వాట్సాప్ గ్రూప్‌లో ఆడే జైపాల్ అన్న అర్హులైనా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తు న్నారని తెలుసుకొన్నాడు. ఇటీవలనే లబ్ధిదారుడు కైలాస్ అతన్ని కలిసి గోడును విన్న వించాడు. బాధితుడి బాధను అర్థం చేసుకుని కొత్త రేషన్ కార్డు వచ్చేవరకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొన్నాడు. ప్రభుత్వం, అధికారులు ఆబాధితుడికి రేషన్ కార్డును మంజూరు చేసింది. మంజూరు చేసిన రేషన్ కార్డును శనివారం ఆడే జైపాల్ చేతుల మీదుగా కైలాశ్ కు అందించారు. రేషన్ కార్డ్ మంజూరు చేసి



అందజే సిన ఆడే జైపాల్‌కు లబ్ధిదారుడైన కైలాశ్ ప్రత్యేకంగా అభినందించారు. గుడిహత్నూర్ మండలంలో అర్హులుగా ఉండి, ప్రభుత్వ రేషన్ కార్డులకు నోచుకొని వారు ఎవరైనా ఉంటే ఆడే జైపాల్ అన్నకు ఫోన్ కాల్ కొట్టు – రేషన్ కార్డు పట్టు.. కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని సంకల్పంతో పనిచేస్తుందనీ, ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలనీ ఆయ న కోరారు. తాను చేసే సహాయం చిన్నదే కావచ్చు, కానీ ఎంతో సంతృప్తిని ఇస్తుం దనీ చెప్పారు. యువ సామా జిక కార్యకర్త చేస్తున్న సేవల పట్ల మండల ప్రజలు అభినం దిస్తున్నారు.

# డివైన్ గ్రూప్ పేరుతో కోట్ల చీటింగ్

**కాగజ్‌నగర్‌లో ప్రధాన నిందితురాలు అరెస్ట్.. నలుగురు పరారీ**

**కాగజ్‌నగర్‌లో కోట్ల రూపాయల చీటింగ్**

**డివైన్ గ్రూప్ పేరుతో భారీ మోసం.. మహిళ అరెస్ట్**

**5 నుంచి 20 శాతం లాభాల పేరుతో బురిడీ**

**కోట్లకు కోట్లు కాజేసిన ముఠా.. ప్రధాన నిందితురాలు చిక్కింది**

**నకిలీ కంపెనీ పేరుతో ప్రజలను నిలువు దోపిడీ**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 25:ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలో డివైన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ పేరుతో నకిలీ వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన కేసులో పోలీసులు ప్రధాన నిందితురాలిని అరెస్ట్ చేశారు.ఈ వివరాలను జిల్లా ఎస్పీ నితిక పంత్ శనివారం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వెల్లడించారు. అధిక లాభాల పేరుతో వంచన: నిందితులు నెలకు 5 నుంచి 20 శాతం వరకు లాభాలు వస్తాయని నమ్మబలికి బాధితుల నుంచి భారీగా నగదు వసూలు చేశారు. ఆగస్టు 2021 నుంచి జనవరి 2023 వరకు కాగజ్‌నగర్‌లో ఉంటూ మోసాలకు పాల్పడి పరారైనట్లు ఎస్పీ తెలిపారు.కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 23/2026, సెక్షన్లు 420, 409 ఐపీసీ, సెక్షన్ 5 ఆఫ్ తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్



ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 1999 కింద కేసు నమోదు చేశారు. ఈ ఒక్క కేసులోనే రూ.1.08 కోట్లు మోసం జరిగింది.

**నిందితులు:** ఏ1. థాకూర్ కరణ్ సింగ్, ఏ2. థాకూర్ రతన్ సింగ్, ఏ3. థాకూర్ రవీందర్ ఏ లడ్డూ సింగ్, ఏ4. థాకూర్ శివరంజని బాయి, ఏ5. థాకూర్ రాణా సింగ్. వీరంతా సికింద్రాబాద్ లాలగూడ శాంతినగర్‌కు చెందినవారు. ఏ4 శివరంజని బాయిని అరెస్ట్ చేయగా, మిగిలిన నలుగురు పరారీలో ఉన్నారు.

**ఇతర కేసులు:** నిందితులపై కాగజ్‌నగర్ టౌన్ పీఎస్‌లో క్రైమ్ నెంబర్ 77/2026 – రూ.17 లక్షలు, పెంచికల్‌పేట్ పీఎస్‌లో క్రైమ్ నెంబర్ 08/2026 – రూ.10 లక్షలు, లాలగూడ పీఎస్‌లో క్రైమ్ నెంబర్ 80/2024 – రూ.31 లక్షలు, సీసీఎస్ హైదరాబాద్‌లో క్రైమ్ నెంబర్ 175/2024 – రూ.1.25 కోట్లు మోసం కేసులు ఉన్నాయి. మొత్తం కోట్ల రూపాయలకు పైగా మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఏప్రిల్ 24న సికింద్రాబాద్‌లో శివరంజని బాయిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. మరో ముగ్గురు బాధితులు కూడా ఫిర్యాదుకు సిద్ధంగా ఉన్నారని ఎస్పీ తెలిపారు.నిందితురాలిని పట్టుకోవడంలో కృషి చేసిన కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్, టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ కుమార్, ఎస్సై రాజు, మహిళా కానిస్టేబుళ్లు లక్ష్మి, జోష్ణ, బ్లేస్సి, శమీనా, కానిస్టేబుల్ విజయ్‌లను ఎస్పీ అభినందించారు. పరారీ నిందితుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామన్నారు.

## సత్తనపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

**ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి ప్రాథమిక వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభించారు సందర్భంగా మాట్లాడుతూ రైతులు మోసపో కుండా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రంలోని విక్రయించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు అనంత శ్రీనివాస్ సత్తనపల్లి సర్పంచ్ సిర్ల విజయ్ ఆనంద్ కుమార్ నారాయణ రమాదేవి తోపాటు పలువురు పాల్గొన్నారు

## గుడిహత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ మలేరియా దినోత్సవం



**గుడిహత్నూర్ ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన గుడిహత్నూర్ గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ మలేరియా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్తానిక సర్పంచ్ ఆడే శీల మాట్లాడారు.2030 వరకు మలేరియాని అంతమొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరికీ అందే లా తనవంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్తానిక వైద్యాధికారి నిలోఫర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాందాస్, ఏఎంఎంలు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని స్వాధినియోగం చేసుకోవాలి మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్



**ఖానాపూర్ ఏప్రిల్ 25( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ భూమన్న అన్నారు శనివారం పి ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఇన్చార్జి సీఈవో అన్నపూర్ణ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం కౌన్సిలర్లు రాజు రా సత్యం నిమ్మల రమేష్ మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజు నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్ నాయకులు గొర్రె గంగాధర్, జంగిలి శంకర్ మైస శ్రీనివాస్ శ్రీపాద శేషాద్రి తదితరులు పాల్గొన్నారు

# ఆపరేషన్ క్రాక్‌డౌన్ 1.0, వెలు గులోకి సైబర్ మోసాలు

**74 అనుమానాస్పద బ్యాంక్ ఖాతాల గుర్తింపు**
**12 కేసులు నమోదు రూ.7,01,83,214 మోసం వెలుగులోకి**
**మ్యూల్ అకౌంట్ల ద్వారా గేమింగ్, బెట్టింగ్, ఫేక్ ట్రేడింగ్ మోసాలు**
**బ్యాంక్ ఖాతాలను ఇతరులకు, సైబర్ నేరగాళ్లకు ఇవ్వడం నేరమే**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)**శనివారం సాయంత్రం స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పా టు చేసిన మీడియా సమావే శంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ పాల్గొని ఆప రేషన్ క్రాక్ డౌన్ 1 సంబంధించిన వివరాలను వెల్లడించా రు.ఆదిలాబాద్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో "ఆపరేషన్ క్రాక్ డౌన్-1.0"లో భాగంగా సైబర్ మోసాలు, ఆన్ లైన్ గేమింగ్/బెట్టింగ్ లావాదేవీలకు సం బంధించి అనుమానాస్పద బ్యాంక్ ఖాతాలపై జిల్లా వ్యా ప్తంగా విశ్లేషణ నిర్వహించారు.ఈ పరిశీలనలో మొత్తం 74 మ్యూల్ అకౌంట్లు గుర్తించగా, వివిధ పోలీస్ స్టేషన్‌లలో 12 ప్రధాన కేసులు నమోదు చేశారు.ఈ కేసుల్లో నిందితులను గుర్తించి చర్యలు తీసుకున్నారు. షెర్లా రాజవర్ధన్, పేట్లశ్రీ అక్షయ్, రాజేందర్, షేక్ సమీర్‌లను అరెస్ట్ చేసి రి మాండ్ కు తరలించారు. అవేస్ ఖాన్, మడవి ఘన్ శ్యామ్, జాధవ్ సంతోష్, సురం ఆశమ్మ, జక్కుల ప్రవీణ్, సురం విశ్వేశ్వర్, రాథోడ్ మనోజ్, జి. ఆర్యన్ గౌడ్, జాధవ్ గోవర్ధన్, షేక్ సమీర్, చవాన్ గోపాల్. గేమింగ్ యాప్స్, బెట్టింగ్ ప్లాట్‌ఫార్మ్స్, ఫేక్ ట్రేడింగ్, టాస్క్/రివ్యూ మోసాల ద్వారా అక్రమ డబ్బు మార్పిడి జరిపినట్లు విచారణలో వెల్లడైంది. వీరిని ఇతర కేసుల్లో గుర్తించారు.

**పోలీస్ స్టేషన్ వారీగా కేసులు -- నిందితుల వివరాలు**

ఆదిలాబాద్ 2 టౌన్ పోలీస్ స్టేషన్ క్రైం.నం.152/2026 -- నిందితులు (రిమాండ్): షెర్లా రాజవర్ధన్, పేట్లశ్రీ అక్షయ్, రా జేందర్, క్రైం. నం. 214/20 26 -- నిందితుడు: షేక్ సమీర్ (తండ్రి: షేక్ నూర్). ఆదిలాబా ద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో క్రైం.నం.165/2026 -- నింది తుడు: అవేస్ ఖాన్ (తండ్రి: అంజాద్ ఖాన్), క్రైం.నం. 229/2026 -- నిందితుడు: జి. ఆర్యన్ గౌడ్ భీంపూర్ పో లీస్ స్టేషన్. క్రైం .నం. 17/ 2026 -- నిందితుడు: మడావి ఘనశ్యామ్ (తండ్రి: విట్టల్), ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో క్రైం.నం..96/2026 -- నింది తుడు: జాధవ్ సంతోష్, తాం సి పోలీస్ స్టేషన్ లో క్రైం.నం .24/2026 -- నిందితురాలు: సురం ఆశమ్మ (భర్త:రాములు), క్రైం.నం..29/ 2026 -- నిందితుడు: సురం విశ్వేశ్వర్ (తండ్రి: రాములు), తలమ డుగు పోలీస్ స్టేషన్, క్రైం.నం .57/2026 -- నిందితుడు: జక్కుల ప్రవీణ్ (తండ్రి: మ హేందర్),ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ లో క్రైం, నం.43/2026 -- నిందితుడు: రాథోడ్ మనో జ్ (తండ్రి: సకారం),నార్నూర్ పోలీస్ స్టేషన్ లో క్రైం నెం 26/2026 -- నిందితుడు: జాధవ్ గోవర్ధన్ (తండ్రి: గోవింద్), క్రైం.నం.27/ 2026 -- నిందితుడు: చవాన్ గోపాల్ (తండ్రి: రమేష్),లపై కేసులు నమోదు చేశారు. దేశవ్యాప్తంగా నమోదైన ఎన్ సి ఆర్ పి ఫి ర్యాదులతో ఈ అకౌంట్లు అను సంధానమై ఉన్నట్లు గుర్తించారు.ఈ సందర్భంగా పోలీసులు ప్రజలను హెచ్చరిస్తూ తమ బ్యాంక్ ఖాతాలను స్నేహితు లు, బంధువులు లేదా ఇత రులకు ఇవ్వడం కూడా నేర మని స్పష్టం చేశారు. అలా చే సిన వారిపై అరెస్ట్, ఖాతాల ఫ్రీజింగ్, ఎన్ సి ఆర్ పి లో నమోదు వంటి చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.ప్రజలు తమ బ్యాంక్ ఖాతా లు, ఏటీఎం/డెబిట్ కార్డులు, ఓటిపి, పిన్ వివరాలను ఎవ రికీ పంచుకో వద్దని, ఆన్‌లైన్ గేమింగ్/ బెట్టింగ్ లావాదేవీల కు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్ర దించాలని సూ చించారు. సైబర్ నేరాలపై, మ్యూల్ అకౌంట్ హోల్డర్లపై, గేమింగ్‌కు సంబంధించిన అక్రమ ఆర్థిక లావాదే వీలపై ఆ దిలాబాద్ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సైబర్ క్రైమ్ ఎస్ఐ గోపి కృష్ణ, సిబ్బంది రియాజ్, మజీద్, త్రిశూల్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా భాగస్వామి కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని 17వ వార్డులో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్, మున్సిపల్ కమిషనర్ గజానంద్ వార్డులో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అలాగే ప్రజలకు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే విధానంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆకాష్ మాట్లాడుతూ ఇంటి వద్దే చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకో వచ్చని తెలిపారు. ప్రగతి ప్రణాళిక లక్ష్యం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమేనని పేర్కొన్నారు.



పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాలం బిన్ అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ జావిద్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండో వార్డులో బోరుకు మరమ్మత్తులు చేసిన కౌన్సిలర్ తాళ్లపల్లి రాజా గంగన్న



**ఖానాపూర్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి )** ఖానాపూర్ పట్టణంలోని రెండో వార్డులో గల గోసాంగి సంఘం కమిటీ వాళ్ళు పరిసర ప్రాంతాల్లో చెడిపోయిన బోరుబావిని కౌన్సిలర్ తాళ్లపల్లి రాజ గంగన్న శనివారం మరమ్మతులు చేయించారు ఈ కార్యక్రమం లో మాజీ ఉపసర్పంచ్ కారింగుల సుమన్ తదితరులు పాల్గొన్నారు వేసవి సమయంలో వెంటనే స్పందించిన కౌన్సిలర్ను వీధివాసులు అభినందించారు

## సిరికొండ ఎస్ ఐ పూజా బదిలీ

**మండల ప్రజలకు అందుబా టులో ఉండి అందించిన సేవలు మరువలేనివి**

**సిరికొండ మండల ఎస్సై పూజ**



**సిరికొండ, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** సిరికొండ ఎస్సై పూజ బదిలీ అయ్యారు. గత తొమ్మిది నెలలు కాలంగా ఆమె సిరికొం డ ఎస్సైగా విధులు నిర్వహిం చారు. ఎస్ ఐ పూజా ను హైద రాబాద్ కు బదిలీ చేస్తూ శనివారం పోలీసు ఉన్న తాధికా రులు ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో ఆమెని క్కచ్చిగా వ్యవ హారించడం, మండల ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండడం వల్ల అనతి కాలంలోనే ఆమె మండల ప్రజల మన్ననలను, ప్రశంశలు అందుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ఏమా త్రం వెనకడుగు వేయకుండా నిత్యం రాత్రి, పగలు ప్రజలకు అందుబాటు ఉండి సేవలం దించిన సిరికొండ మండల ఎస్సై పూజ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిరికొండ మండల ప్రజలు ఆ మెను ఘణంగా సత్కరించారు. ఎస్సై పూజని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువాలతో సన్మానించారు. పలువురు ఆయా గ్రామ పం చాయతీల సర్పంచ్ లు సైతం శనివారం ఎస్ ఐ పూజాను సత్కరించారు. ఈ సందర్భంగా రాయిగూడ గ్రామ సర్పంచ్ పెందుర్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సిరికొండ ప్రజలతో సానుకూలంగా మాట్లాడి సమ స్యలు పరిష్కారం చేస్తూ అందరి హృదయాలలో మంచి స్థానం దక్కించుకుందని అన్నారు. అనంతరం ఎస్ ఐ పూజ మాట్లాడుతూ సిరి కొండ ప్రజలు వారి మంచి తనా న్ని, ఆదివాసి సంస్కృతి, సంప్రదాయలను ఎప్పటికి మరు వలేను అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయిగూడ, కొం డాపూర్, పోచంపల్లి, రాజేం పేట్, కన్నాపూర్, సోన్ పల్లి గ్రామ సర్పంచ్‌లు పెందుర్ లక్ష్మణ్ రావు, పిట్ల విజయ్ కుమార్, లక్ష్మణ్,? లక్ష్మీ కాంత్, చంద్ర కాంత్, పెందుర్ గుణవంత్ రావు, జిల్లా సార్ మె డి, తోడోషం అమృత్ రావు, తుడుం దెబ్బ మండల అధ్య క్షులు కుంరం యాదవ్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవ్‌రావు పాటిల్, విలాస్, ఆమోల్, తదితరులు పాల్గొన్నారు.

## నార్లాపూర్‌లో పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

**ఎమ్మెల్యే కోవ లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభం**



**కేరమేరి ఏప్రిల్ 25:** ప్రజా జ్యోతి వాంకిడి మండలం నార్లాపూర్ గ్రామంలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను ఆసిఫాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి కోవ లక్ష్మి ఆవిష్కరించారు.కార్యక్రమాన్ని ముందుగా జెండా ఆవిష్కరణ, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, పూలే దంపతుల విగ్రహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం, మహిళా విద్య కోసం పూలే దంపతులు చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. వారి ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వాంకిడి మండల ప్రజాప్రతినిధులు, వివిధ స్థాయిల నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండల మాలి సంఘ నాయకులు, నార్లాపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెజ్జూర్ మండల సర్పంచ్ ల కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక

**మండల అధ్యక్షునిగా కొండా రాంప్రసాద్**

**కోశాధికారిగా ఎనుక శ్రీహరి, సెక్రటరీగా సెండే పద్మ, ప్రధాన కార్యదర్శి గా సోయం చిన్నయ్య:**



**ఏప్రిల్ 25, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని బెజ్జూర్ మండలం రైతు వేదికలో 22 గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచుల ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీ పాలకవర్గ సమస్యల పరిష్కారం కొరకు మీటింగ్ నిర్వ హించారు.పలు విషయా లపై చర్చించారు. అనంతరం సర్పంచుల ఆధ్వర్యంలో కార్యవర్గ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బెజ్జూర్ మండల సర్పంచ్ ల సంఘము మండలం అధ్యక్షులుగా కొండ రాం ప్రసాద్, ఉపాధ్యక్షులుగా చిరంజీవి, కోశాధికారిగా ఎనుక శ్రీహరి, సెక్రటరీగా సేండే పద్మ,జాయింట్ సెక్రటరీగా మన్నం మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా సోయం చిన్నయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా పెగడపల్లి సరితా,కుమ్మరి రామకృష్ణ, నందిపేట రాజయ్య, సద్మేక సాయి కిరణ్, కొడప శంకర్, తెల సుశీల, ధరవత్ కవితలను సభ్య లుగా నియమించారు. ఈ ఎన్నిక మండల సర్పంచ్ల అందరి సమక్షంలో జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల పాలక సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 2002 నాటి ఓటు వివరాలతో బీఎల్ఓను సంప్రదించండి

**: తహసీల్దార్ సూచన**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా వాంకిడి మండలంలోని ఓటర్లు తప్పనిసరిగా ఓటరు మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు. 2002 సంవత్సరంలో ఓటర్లు ఏ ప్రాంతంలో నివాసం ఉండి తమ ఓటు నమోదు చేసుకున్నారో ఆ వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. ముఖ్యంగా 2002 నాటి నియోజకవర్గ నంబరు, పోలింగ్ కేంద్రం నంబరు, ఓటరు జాబితాలోని క్రమసంఖ్యను వెంట తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం నివాసం ఉంటున్న ప్రాంతంలో ఓటరు మ్యాపింగ్ కోసం సంబంధిత బూత్ స్థాయి అధికారి (బీఎల్ఓ)ను సంప్రదించి వెంటనే ప్రక్రియ పూర్తి చేయించుకోవాలని కోరారు. ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించడం, నకిలీ ఓట్లను తొలగించడం లక్ష్యంగా ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో ఓటర్లు సహకరించాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు.

# బాలల భవితకు భరోసా..

అంకుసాపూర్‌లో ఎజ్రూజ కమిటీ

బాల్య వివాహాలు నేరం.. ప్రభుత్వం ఉపేక్షించదు

పిల్లల పెళ్లిళ్లు ఆపండి.. లేకపోతే జైలుకే

18 ఏళ్లలోపు పెళ్లి చేస్తే కఠిన శిక్షలు

గ్రామగ్రామాన బాలల పరిరక్షణకు ప్రభుత్వ చర్యలు



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం అంకుసాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ టేకం గంగారం ఆధ్వర్యంలో శనివారం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ (ఎజ్రూజ) సమావేశం జరిగింది. జిల్లా బాలల సంరక్షణ విభాగం కౌన్సిలర్ మెరుగు చంద్రశేఖర్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

**వివాహ వయసు:** 2006 బాల్య వివాహ నిషేధ చట్టం ప్రకారం అమ్మాయికి 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

**చేస్తే శిక్ష తప్పదు:** బాల్య వివాహాలు జరిపితే ఇరువైపులా పెద్దలు శిక్షార్హులవుతారని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.2 లక్షల జరిమానా, ఒక సంవత్సరం జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మికుల సమస్యలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా 10 మందితో కూడిన గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీని ఎంపిక చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ టేకం గంగారం, కార్యదర్శి కవిత, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, కమిటీ సభ్యులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొన్నారు

## వేసవి శిబిరాలను సద్వినియోగంచేసుకోండి

**డిడి జాదవ్ అంబాజీ**



**ఉట్నూర్, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** గిరిజన విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసి వారిని సాన పెట్టేందుకు గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన వేసవి శిబి రాలను సద్వినియోగం చేసు కోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ అన్నారు. శనివారం ఉట్నూర్ కేబి కాంప్లెక్స్‌లో ప్రజా పాలన ప్రగతి ప్రణా ళికలో భాగంగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తు న్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రా రంభించారు. వేసవి సెలవులలో తమ సమయాన్ని వృధా చేసుకోకుండా క్రీడలు, కలలు కంప్యూటర్, కుట్లు, అల్లికలు, టైలరింగ్, చిత్రలేఖనం లాంటి ఎన్నో అంశాలను నేర్చుకునే అవకాశం విద్యార్థులకు దక్కిం దన్నారు. భవిష్యత్తులో ఉపా ధికి సైతం ఎన్నో అవకాశాలు లభిస్తాయని చెప్పారు, పిల్ల లు ఇంటిని మరిచేలా అనేక కార్యక్రమాలు ఉంటాయని ఆ టపాటలతో సేద తీరాలని కోరారు. డిప్యూటీ డిఇఓ గోడం చందనం ఏపీఓ పి వి టి జి ఆత్రం భాస్కర్‌లు మాట్లాడు తూ 15 రోజులపాటు జరిగే శిబిరాలలో చివరి వరకు ఉండి అన్ని అంశాల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున బయట తిరగొద్దని సూచించారు, పాము పాఠశాలలకు వచ్చిన పుడు శిబిరాల్లో నేర్చుకున్న విషయాలను గురించి అడు గుతామని చెప్పారు. అనంత రం క్రీడా పరికరాలను పంపిణీ చేశారు.

## 100 సివిల్ ప్రొసీజర్ కోడ్ కేసు లను విచారించిన ఏజెన్సీకోర్టు





**ఉట్నూర్, ఎప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** ఉట్నూర్ సబ్-కలెక్టర్ పర్యవేక్షణలో పనిచేస్తున్న ఉట్నూరు లోని ఏజెన్సీ కోర్టు శనివారం 100 సివిల్ ప్రొసీజర్ కోడ్ (సి పిసి) కేసులను విచారణకు స్వీకరించింది. సబ్-కలెక్టర్ ఈ కేసులను సమీక్షించి, సంబంధిత పక్షాలకు న్యాయం జరిగే లా చూడటానికి సకాలంలో పరిష్కరించడం యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పారు. ప్రక్రి యను వేగవంతం చేయడానికి, విచార ణలలో పారదర్శక తను పాటించడానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.ఈ చొరవ, ఏజెన్సీ ప్రాంతంలో స మర్థవంతమైన కేసుల నిర్వాహణకు, ఫిర్యాదుల వేగవంత మైన పరిష్కారానికి పరిపాల నయంత్రాంగం యొక్క నిబద్ధ తను ప్రతిబింబిస్తుంది.

## రోడ్డు ప్రమాద బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన - ఆడే గజేందర్



**నేరడిగొండ, ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి:**నేరడిగొండ మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన గెడం జ్యోతిరామ్ ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలిసి, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. కొరిటికల్ (కే) మాజీ సర్పంచ్ ఆత్రం నగేష్‌కు జ్యోతిరామ్ మేనమామ అవుతారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ బాధిత కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆడే గజేందర్ వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో ఆరేపల్లి సర్పంచ్ రవీందర్, లింగాట్ల సర్పంచ్ మల్లేష్ పటేల్, బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిత్రే నారాయణ సింగ్, మాజీ ఎంపీపీ సాబ్లె ప్రేమ్ సింగ్, సిడం భూమన్న పటేల్, గోడం బాపూరావ్ పూజారి ఉన్నారు. అలాగే నాయకులు ఎండీ సద్దాం, సిడం భూమన్న, గోడం బాపూరావ్, గోడం యదో రావ్, గోడం లక్ష్మణ్, బానోవత్ రవి, పంద్రం శ్రీకాంత్, మాజీ సర్పంచులు సిడం గంగా ప్రసాద్, నాగేష్, వార్డు సభ్యులు కొట్నాక్ భీం రావు, దుర్వ సోనేరావు, మడవి బూమన్న, లక్ష్మణ్ ఉయక, లక్ష్మణ్, కుమ్రయదు రావ్, దుర్వ కుష్టు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యే మా ప్రాధాన్యత సర్పంచ్ వసుంధర నవీన్



**నేరడిగొండ ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి :** మండలంలోని తేజాపూర్ గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్ సింగర్ వసుంధర నవీన్ తెలిపారు. గత కొన్ని రోజులుగా గ్రామంలోని పలు వార్డుల్లో నీటి ఎద్దడి ఏర్పడడంతో గ్రామస్తులు తమ సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన సర్పంచ్, గ్రామంలో మూలనపడ్డ మరియు మరమ్మతులకు గురైన అన్ని బోరింగ్లను బాగు చేయించాలని నిర్ణయించారు. రాబోయే ఎండకాలంలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన బోరు బావులకు రిపేరింగ్ పనులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ"గ్రామ ప్రజల అవసరాల ను తీర్చడమే మా మొదటి కర్తవ్యం. ఎండలు ముదురుతున్న నేపథ్యంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా గ్రామంలో ఉన్న అన్ని బోరు బావులను పునరుద్ధరిస్తున్నాము. ఏ ఒక్కరూ నీటి కోసం ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటాము" అని స్పష్టం చేశారు. సర్పంచ్ తీసుకున్న ఈ తక్షణ నిర్ణయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సిరికొండ, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** సిరికొండ మండల కేంద్రంలో శనివారం గత తొమ్మిది నెల లుగా సిరికొండ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్సైగా పూజ విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్నందున సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘణంగా సన్మానించి సత్కరించారు. ఇన్ని రోజులు సిరి కొండ మండలానికి చేసినటువంటి సేవలను కొనియాడు తూ ఆమెకు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ ఇమా మ్, సిరికొండ సర్పంచుల సం ఘం అధ్యక్షులు దత్తాత్రి అది లాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఇమామ్, మైనార్టీ చై ర్మన్ రంజాన్, సిరికొండ ఉప సర్పంచ్ టి రాజు, రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్, సుంకిడి సర్పంచ్ గణపతి, సోన్ పల్లి సర్పంచ్ లక్ష్మి కాంత్, ఆలం గ జానంద్, సంజీవ్, రామారావు, జల్లా భూమన్న, షేక్ పతి, ఇరుగదిండ్ల ఎల్లన్న, రవి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## గవర్నర్ కోట ఎమ్మెల్సీ గా కోదండరామ్

**హర్షం వ్యక్తం చేసిన టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కడపత్రి తిలక్ రావు**



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరామ్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించడం పట్ల నిర్మల్ జిల్లా టీజేఎస్ పార్టీ అధ్యక్షులు కడపత్రి తిలక్ రావ్ హర్షం వ్యక్తం చేసారు ఈ సందర్భంగా కోదండరాంకు శుభాకాంక్షలు తెలియజేశారు ఉద్యమ ఆకాంక్షల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దలు చట్టసభలలో తమ వానిని ప్రజా సమస్యలను వినిపించడానికి అవకాశం రావడం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు తిలక్రంతోపాటు ముదోల్ ఇంచార్జ్ వినోద్ కుమార్ పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా నిర్వహించేందుకు కీలక మార్పులు

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు**



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతంగా, సమర్థవంతం గా నిర్వహించేందుకు ప్రభుత్వం సాఫ్ట్‌వేర్‌లో కీలక మార్పులు చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు సమీపంలోని రైస్ మిల్లులకు ధాన్యం తరలించే విధంగా చర్యలు తీసుకున్నట్లు, ప్రతి రైస్ మిల్లు సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకుని ధాన్యం కేటాయింపును ఆధునీ కరించినట్లు అన్నారు. ఈ మార్పులతో రవాణా సమయం తగ్గి, కొనుగోలు ప్రక్రియ వేగవంతమవు తుందని వివరించారు. ఇకపై కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకం వేసిన తర్వాత మాన్యువల్ ట్రక్ షీట్ విధానం ఉండదని, పూర్తిగా ఆన్‌లైన్ ద్వారా ట్రక్ షీట్ రూపొందించబడుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు మరియు మిల్లుల మధ్య అనుసంధానం ఆటోమేటిక్‌గా జరుగుతుంద ని చెప్పారు. ఆన్‌లైన్‌లో రూపొందించిన ట్రక్ షీట్‌ను ప్రింట్ తీసి లారీలతో పాటు మిల్లులకు పంపించాలని సూచించారు. ధాన్యం రవాణాలో ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకు ట్రక్కులకు జిపిఎస్ పరికరాలు అమర్చ బడతాయని తెలిపారు. రైతుల వివరాలను సిస్టంలో నమోదు చేసి ఆధార్ కార్డు ద్వారా గుర్తింపును నిర్ధారించాల్సి ఉంటుందని, రైతుల భూమి విస్తీర్ణం మరియు పంట వివరాలను పరిశీలించాలని సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాల కు అనుగుణంగా ఉన్నప్పుడే గోనె సంచులు అందజేయా లని, సంచుల్లో నింపిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా తూకం వేయాలన్నారు. ఆధార్ నిర్ధారణ అనంతరం ధాన్యం విక్రయాన్ని ధృవీక రించాలని తెలిపారు. తూకం వేసిన ధాన్యాన్ని జిపిఎస్ సౌకర్యం ఉన్న ట్రక్కుల్లో లోడ్ చేసి, ఓపిఎంఎస్ (ఒన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) ద్వారా ట్రక్ చిట్ జనరేట్ చేయబడుతుందని చెప్పారు. మిల్లుల కేటాయింపు పూర్తిగా ఆటోమేటిక్ విధానంలో జరుగుతుందని వివరించారు. మిల్లర్లు ధాన్యాన్ని స్వీకరించిన తర్వాత ఓపిఎంఎస్‌లో అంగీకారం నమోదు చేస్తారని, ఆ తర్వాత ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తుందని తెలిపారు. జిల్లాలోని రైతులు ప్రభుత్వ నాణ్యత ప్రమాణా లకు అనుగుణంగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ రాములు సూచించారు.

## ఉచిత హెల్మెట్ల పంపిణీకి అధికారులకు ఆహ్వానం

**28న అగర్వాడలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం**





**కేరమేరి, ఏప్రిల్ 25: ప్రజా జ్యోతి** 'పోలీసులు మీకోసం' కార్యక్రమం లో భాగంగా అగర్వాడ గ్రామ పంచాయతీ ఆధ్వ ర్యంలో ఈనెల 28న ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ మేరకు సర్పంచ్ వాడుగురే రోజా సోనజి శుక్రవా రం కేరమేరి మండల కేంద్రంలో సీఐ సత్యనా రాయణ, ఎస్సై ఎన్. మధుకర్, ఎమ్మార్వో గెడం సంతోష్ కుమార్ లను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు అగర్వాడలో జరిగే 'అరైవ్ అలైవ్' కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు సర్పంచ్ తెలిపారు.

## కేరమేరి ఫీడర్ పరిధిలో రేపు విద్యుత్ అంతరాయం

**ఉ.8 నుంచి 11 వరకు మరమ్మతులు**

**కేరమేరి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** కేరమేరి సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు సమాచారం ఇచ్చారు. 33కేవీ కేరమేరి ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు మూడు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఆసిఫాబాద్ లో కొత్తగా మేడప్లస్ మెడికల్ స్టోర్ ప్రారంభం



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** కొమురం భీమ్ జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ లో ప్రముఖ ఔషధ విక్రయ సంస్థ వీవన్యూశ్రీబం కొత్త మెడికల్ స్టోర్‌ను శనివారం ప్రారంభించింది. పట్టణ ప్రజలకు నాణ్యమైన ఔషధాలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశం తో ఈ స్టోర్‌ను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్ కౌన్సిలర్లతో కలిసి రిబ్బన్ కట్ చేసి స్టోర్‌ను ప్రారంభించారు. అనంతరం మెడ్ ప్లస్ ప్రతినిధులు చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్‌లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ప్రతినిధులు మాట్లాడుతూ, పట్టణంలో ఇలాంటి ఆధునిక మెడికల్ స్టోర్లు ఏర్పడడం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అత్యవసర ఔషధాలు సులభంగా లభించడం ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువవుతా యని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, సాలం బీన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ మారాలి, వ్యవస్థని మార్చాలి

**వ్యవస్థ అంటే నేను నువ్వు వేసే ఓటు తీసుకొని లంచం మౌనంగా భరించే అన్యాయం ఇవన్నీ కలిస్తే వ్యవస్థ:**

**బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసింది పుస్తకంలో పెట్టుకోవడానికి కాదు,:**

**రాజ్యాంగాన్ని బతికించాల్సిన బాధ్యత ఎవరిది: ఎమ్మెల్యే దా? ఎంపీదా? కాదు. ఓటర్ ది. నీది నాది:**

**నోటుకు ఓటు, భయం ఓటు, కులం ఓటు, మతం ఓటు, ఉదాసీనత ఓటు ఇలా 5 రకాల ఓట్లు వేసి వ్యవస్థ మారట్లేదు అంటే ఎలా:**

**వ్యవస్థ మారాలంటే ఓటర్ మారాలి. అభ్యర్థిని కాదు అజెండాను చూడాలి:**

**500 లకు అమ్ముడు పోకు 5 లక్షల నష్టపోకు: ఓటు వేసిన తర్వాత పడుకోకు ప్రశ్నించు:**

**పెన్నుతోనే పనులు ఓటుతోనే మార్పు నా ఓటు నాఆయుధం అని తెలుసుకో: ఆర్టిఐ రిసోర్స్ పర్సన్ అడ్వైజర్ రామ్టెంకీ కృష్ణ:**



**ఏప్రిల్ 25, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం బట్టుపల్లికి చెందిన ఆర్టిఐ రిసోర్స్ పర్సన్ రామ్టెంకి కృష్ణ పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ.. ఈ దేశం బాగుపడ దని బస్టాండ్ లలో, టీ కొట్టులలో నాయకులు అందరూ ఇలాంటివారు అలాంటి వారు అని తిట్టుకుంటారు మాట్లాడుతారు "వ్యవస్థ మొత్తం కుళ్ళిపోయింది" అని బాధపడతారు. కానీ ఒక్క ప్రశ్న? ఈ వ్యవస్థని ఇంత కుళ్ళిపోయేలా చేసింది ఎవరు? మనమే. మన ఓటే,(1)వ్యవస్థ అంటే ఏంటి? ఇది ఆకాశం నుండి ఊడి పడలేదు. వ్యవస్థ అంటే పోలీస్ స్టేషన్,తాహసిల్దార్ కార్యాలయం మున్సిపా లిటీ కాదని అన్నారు. వ్యవస్థ అంటే నువ్వు, నేను. మనం వేసే ఓటు. నువ్వు తీసుకునే లంచం. నేను మౌనంగా భరించే అన్యాయం. ఇవన్నీ కలిస్తేనే "వ్యవస్థ" అవుతుందని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాసింది పుస్తకంలో పెట్టుకోడానికి కాదు. బతకడానికి. కానీ ఆ రాజ్యాంగాన్ని బతికించా ల్సిన బాధ్యత ఎవరిది? ఎమ్మెల్యేదా? ఎంపీదా? కాదు. ఓటర్ ది. నీది,నాది. (2) మనం ఎలా ఓటు ఓటు వేస్తున్నాం 1)కులం ఓటు:బిమా కులం వాడు, మనోడికే వేయాలి. -వాడు దొంగ అయినా పర్వాలేదు. 2) మతం ఓటు: "మా దేవుడి పేరు చెప్పాడు, వీడికే ఓటు వేయాలి. వాడు పని చేయకపోయినా ఫర్వా లేదు. 3) నోటు కు ఓటు: "500 ఇచ్చాడు, క్వార్టర్ బిర్యానీ పెట్టాడు, వీడికే వేయాలి" - 5 ఏళ్లు నీ నోరు మూయించినా పర్వాలేదు. 4) భయం ఓటు వాళ్లకి వేయకపోతే మనల్ని బ్రతకనివ్వరు. బానిసలా బ్రతికినా పర్వా లేదు. 5) ఉదాసీనత ఓటు: "ఎవడు గెలిస్తే నాకెందుకు, నేను ఓటే వేయను దేశం ఏమై పోయినా పర్వాలేదు

నాకనవసరం. ఈ 5 రకాల ఓట్లు వేసి, "వ్యవస్థను మార్చలేమని అన్నారు. అంటే ఎలా? పునాది

కులితే మేడ ఎలా నిల బడుతుంది? మారాల్సింది ఓటర్ - ఎలా మారాలి?

1)అభ్యర్థిని కాదు. అజెండాను చూసి ఓటు వేయాలి చూడాలి అతనుఏకులం,ఏమతం అనేది ముఖ్యంకాదు. నీ ఊరి స్కూల్ భవనాన్ని నిర్మిస్తాడా? హాస్పిటల్‌లో డాక్టర్ నియమిస్తాడా? ఆర్టిఐ వేస్తే సమాధానం చెప్తావా?"అని అడుగు. పని చేసే వాడికే ఓటు. పెళ్లిలో డాన్స్ చేసేవాడికి కాదు. అని గ్రహించు

2)500కి అమ్ముడు పోకు 5లక్షల నష్టపోకు

ఎలక్షన్ రోజు 500 తీసుకున్నావ్ అనుకో. వాడు గెలిచాక నీ ఊరి రోడ్డు కోసం రావాల్సిన 5 కోట్లు మింగేస్తాడు. నీపిల్లల ఫీజు రీయింబర్స్‌మెంట్ 5 లక్షలు ఆపేస్తాడు 500కి ఆశపడి 5 లక్షలు నష్ట పోతున్నావ్. లెక్క వేసుకో.

3)ఓటు వేసిన తర్వాత పడుకోకు, ప్రశ్నించు ఓటు వేయడం నీ హక్కు మాత్రమే కాదు, బాధ్యతకు మొదటి అడుగు. గెలిచిన నాయకుడు ఇంటికి వెళ్లి పడుకుంటే,నువ్వు ఆర్టిఐ తో నిద్ర లేపాలి. మా ఊరి నిధులు ఏమయ్యాయి?" అని పెన్నుతో అడగాలి. ఓటు వేసి వదిలేస్తే,వాడు నిన్ను వదిలేస్తాడు.

4. అంబేద్కర్ చెప్పిన "ప్రజాస్వామ్యం" అంటే ఇదే బాబాసాహెబ్ అన్నాడు రాజ్యాంగం ఎంత మంచిదైనా, నడిపే వాళ్లుచెడ్డవాళ్లయితే అది చెడ్డదే అవుతుందని అన్నారు. నడిపేవాళ్లు మంచివాళ్లయితే అది మంచిదే అవుతుంది

అంటే తాళం చెవి ఎవరి చేతిలో పెడుతున్నావ్? దొంగ చేతిలో పెట్టి, "నా ఇల్లు దోచేశారు" అంటే ఎలా? తాళం చెవి

అంటే నీ ఓటు - మంచోడి చేతిలో పెట్టు. వాడు దొరక్కపోతే,నువ్వే ఆ మంచోడివి అవ్వు. నువ్వే నిలబడు. పెన్నుతోనే పనులు చెయ్యాలి - ఓటు తోనే మార్పు రావాలి సోదరులారా,ఈ దేశంలో ఇంకో స్వాతంత్ర్య ఉద్యమం రావాలి. అది బ్రిటిష్ వాడి మీద కాదు. మనలో ఉన్న బానిసత్వం మీద. కులం బానిసత్వం మీద. 500 నోట్ల బాని. సత్వంమీద,భయం బాని సత్వం మీద,కాకుండా వ్యవస్థను మార్చాలంటే ముందు ఓటర్ గా మనం మారాలి. ఓటర్ ఎప్పుడు మారుతాడు? నా ఓటు నా ఆయుధం"అని తెలుసు కున్నప్పుడే ఆ ఆయుధా న్ని ఎలా వాడాలి? పెన్ను తో,చదువుతో ప్రశ్నించడం తో,అని గుర్తించుకోవాలి 5 ఏళ్లకో సారి వేసే ఓటు, 5 తరాల భవిష్యత్తుని నిర్ణ ఇస్తుంది కాబట్టి నీ బిడ్డ ఇంగ్లీష్ మీడియంలో చదవాలా,కూలీగా మారాలా అనేది నీ ఓటు మీద ఆధారపడి ఉంది. అందుకే ఈసారి పోలింగ్ బూత్‌కి వెళ్లేటప్పుడు, ఒక్క క్షణం ఆగి నీ జేబులో ఉన్న ఆ పెన్నుని టచ్ చేసుకో. నీ గుండె మీద చెయ్యి వేసుకో. అంబేద్కర్ ఫోటో గుర్తు తెచ్చుకో. అప్పుడు బటన్ నొక్కు. అది నీ వేలు కాదు. ఈ దేశ భవిష్యత్తు అందు కే ఓటర్గా మనమందరం మారితే,వ్యవస్థ దానంతట అదే మారు తుంది. మార్పు నీతోనే మొదలవ్వాలి. ఇప్పుడే. ఇక్కడే. అని ఆర్టిఐ రిసోర్స్ పర్సన్ రాంటెంకి కృష్ణ ఓటర్ మహాశ్రేయులను ఆలోచించి ఓటు వేయాలని సూచించారు.

## గిరిజన విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కలెక్టర్ హరిత సూచన.. క్రీడా దుస్తులు పంపిణీ**



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 26: ప్రజా జ్యోతి** ఉమ్మడి జిల్లా గిరిజన క్రీడాకారులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో ఉమ్మడి జిల్లా గిరిజన విద్యార్థులకు ఏర్పాటు చేసిన వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా గిరిజన విద్యార్థుల కోసం వేసవి శిక్షణలో భాగంగా హ్యాండ్‌బాల్, కబడ్డీ, అథ్లెటిక్స్‌పై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా దుస్తులు, షూలు అందజేశారు.

# ఆర్టీసీ కార్మికుల ఆనందోత్సాహం

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన డీసీసీ అధ్యక్షురాలు సుగుణక్క**







**ఆసిఫాబాద్, ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మె విరమింపజేయడంతో కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా బస్టాండ్‌లో శనివారం సంబరాలు అంబరాన్నంటాయి.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క బస్టాండ్‌కు చేరుకుని ఆర్టీసీ కార్మికులతో కలిసి స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని కొనియాడారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కార్మిక సంఘాలతో జరిపిన సుదీర్ఘ చర్చల అనంతరం సమస్యకు పరిష్కారం లభించిందని సుగుణక్క తెలిపారు. కార్మికులకు దక్కిన న్యాయం: కార్మికులకు 11 శాతం పీఆర్సీని వెంటనే మంజూరు చేయడం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై ఉన్నతస్థాయి కమిటీ వేయడం, గుర్తింపు సంఘాల ఎన్నికలకు అనుమతించడం వంటి నిర్ణయాలు కార్మికుల దశాబ్దాల పోరాటానికి దక్కిన ఫలితమని అభివర్ణించారు.అనంతరం గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఇరుకుల మంగ, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు తదితర నేతలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.శంకర్ గౌడ్‌కు నివాళి:ఈ సందర్భంగా ఆత్మహత్యకు పాల్పడిన నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో పరిష్కారం కాని కార్మిక సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే పరిష్కరించి చిత్తశుద్ధి చాటుకుందని సుగుణక్క పేర్కొన్నారు. కార్మికులు సంతోషంగా విధులకు హాజరై ప్రయాణికుల కు మెరుగైన సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆర్టీసీ జేఏసీ ప్రతినిధులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోల్ ఇండియా రిటైర్డ్ ఉద్యోగుల ఆందోళన

**పెన్షన్, రిటైర్మెంట్ ప్రయోజనాల్లో తీవ్ర వివక్షపై కేంద్ర బొగ్గు గనుల మంత్రి కి వినతి**



**మంచిర్యాల, 25, ఏప్రిల్ (ప్రజా జ్యోతి):** కోల్ ఇండియా లిమిటెడ్ (సి ఐ ఎల్) రిటైర్డ్ ఉద్యోగులు తమ పెన్షన్ సమస్యలు మరియు రిటైర్మెంట్ ప్రయోజనాలలో కొనసాగుతున్న తీవ్రమైన వివక్షపై కేంద్ర ప్రభుత్వ దృష్టిని ఆకర్షిస్తూ కేంద్ర బొగ్గు గనుల మంత్రి జి . కిషన్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శనివారం ఆయనను కలిసి తమ సమస్యలను వివరించారు.వారు తెలిపిన వివరాల ప్రకారం, 1998లో అమల్లోకి వచ్చిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ (సి ఎం పి ఎస్ '98) ఇప్పటివరకు సమగ్రంగా పునర్విమర్శ చేయబడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 సంవత్సరాలుగా పెన్షన్‌లో గణనీయమైన పెంపులు లేకపోవడం వల్ల వేలాది మంది రిటైర్డ్ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రికి తెలిపారు. ప్రస్తుతం కనీస పెన్షన్ 1000 మాత్రమే ఉండటం, చాలామంది 2000 లోపే పెన్షన్‌తో జీవనం సాగించడం దుర్భర పరిస్థితిని సృష్టించిందని తెలిపారు.పెన్షన్ పథకంలో డియర్‌నెస్ అలవెన్స్ (డి ఏ) లేకపోవడం, కాలానుగుణ పెంపులు లేకపోవడం, కమ్యూటేషన్ సదుపాయం లేకపోవడం వంటి అంశాలు ఈ పథకాన్ని బలహీనంగా మార్చాయని విమర్శించారు. అలాగే సంస్థలో ఎగ్జిక్యూటివ్ మరియు నాన్-ఎగ్జిక్యూటివ్ ఉద్యోగుల మధ్య తీవ్ర అసమానత ఉందని రిటైర్డ్ ఉద్యోగులు అభిప్రాయ పడ్డారు. ఎగ్జిక్యూటివ్‌లకు రెండు పెన్షన్లు, మెరుగైన వైద్య సదుపాయాలు, అధిక గ్రాట్యుటీ లభిస్తుండగా, నాన్-ఎగ్జిక్యూటివ్‌ల కు మాత్రం పరిమిత ప్రయోజ నాలు మాత్రమే కల్పించడం అన్యాయమని అన్నారు. మెడికల్ స్కీమ్ (సి పి ఆర్ ఎం ఎస్)లో ఎగ్జిక్యూటివ్‌లకు ?25 లక్షల వరకు కవరేజ్ ఉండగా, నాన్-ఎగ్జిక్యూటివ్‌లకు కేవలం 8 లక్షలు మాత్రమే ఇవ్వడం, వార్షిక అలవెన్సులు లేకపోవడం తీవ్ర వివక్షగా పేర్కొన్నారు. గ్రాట్యుటీ విషయంలో కూడా ఎగ్జిక్యూటివ్‌లకు 20 లక్షలు, నాన్-ఎగ్జిక్యూటివ్‌లకు 10 లక్షలు మాత్రమే ఇవ్వడం సమానత్వ సూత్రానికి విరుద్ధమని తెలిపారు.ఈ నేపథ్యంలో రిటైర్డ్ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వానికి పలు ముఖ్య డిమాండ్లు ఉంచారు. సి ఎం పి ఎస్ '98 పెన్షన్‌ను తక్షణమే పెంచడం, పెన్షన్‌కు డియర్‌నెస్ అలవెన్స్ (డి ఏ) కల్పించడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పునర్విమర్శ నిర్వహించడం, కనీస పెన్షన్‌ను గణనీయంగా పెంచడం, సి పి ఆర్ ఎం ఎస్‌లో ఉన్న వివక్షను తొలగించడం, గ్రాట్యుటీ అసమానతను సరిచేయడం, అన్ని ఉద్యోగులకు సమాన రిటైర్మెంట్ ప్రయోజనాలు కల్పించడం వంటి అంశాలను మంత్రికి వివరించి కోరారు.తమ సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర బొగ్గు గనుల మంత్రిని రిటైర్డ్ ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. దేశ అభివృద్ధికి దశాబ్దాల పాటు సేవలందించిన కార్మికులకు గౌరవప్రదమైన జీవితం కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని వారు స్పష్టం చేశారు.

## ఖమాన అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఉప సర్పంచ్

**హాజరు రిజిస్టర్ పరిశీలన, పిల్లల ఆరోగ్య వివరాల నమోదు**



**ఆసిఫాబాద్ ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం ఖమాన గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఉప సర్పంచ్ లోబడే లాహు కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డుల ను, హాజరు రిజిస్టర్‌ను ఆయన పరిశీలించారు. కేంద్రానికి వస్తున్న చిన్నారుల హాజరు, బరువు, ఎత్తు నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు.అంగన్‌వాడీ టీచర్ పొచ్చు బాయితో మాట్లాడి గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పోషకాహారం, టేక్ హోం రేషన్ పంపిణీపై ఆరా తీశారు. కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ప్రీ స్కూల్ విద్య, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు.ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని ఉప సర్పంచ్ సిబ్బందికి సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీకి పంపాలని కోరారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**దేగాం లో మహిళ సమైక్యభవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**రాష్ట్రములోనే మొదటి సారిగా భవన నిర్మాణమై ప్రారంభం**

**సర్పంచ్ సుష్మరెడ్డి పని తీరు పట్ల అభినందన**



**బాసర ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. శనివారం భైంసా మండలంలోని దేగాం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించినగ్రామ మహిళ సంఘభవనాన్ని ప్రారంభించిన సందర్భంగా అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు, రాష్ట్ర ప్రభుత్వ వాటా 10 శాతం నిధుల తో సంఘ భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. భైంసా మండలానికి 40 కి పైగా భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించినందుకు సర్పంచ్ సుష్మరెడ్డి, అధికారుల పని తీరును అయన అభినందించారు.. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలు విన్నవించడం తో దశల వారిగా గ్రామ అభివృద్ధి కి నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. సిరాల ప్రాజెక్ట్ ద్వారా దేగాం ఆయకట్టుకు సాగునీరు అందించాల ని కోరగా, కొన్ని చోట్ల మచ్కల్ సమీపంలో కాలువను తవ్వేశారని 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి కాలువను పూర్తి స్థాయిలో నిర్మించి సాగునీటిని అందిస్తామన్నారు... అభివృద్ధే ధ్యేయంగా తాను ముందుకు సాగుతున్నాని, 28 ప్యాకేజి పూర్తి అయితే నియోజకవర్గం సస్యశామలం అవుతుందన్నారు. అదే విధంగా భూగర్భజాలలను పెంచేందుకు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని డి. ఆర్. డి. ఎ. పి డి. విజయలక్ష్మి సూచించారు. అనంతరం సర్పంచ్ సిరం సుష్మ రెడ్డి మాట్లాడుతూ తాను ఒక సామాన్య మహిళ నుండి సర్పంచ్ గా కావడం లో గ్రామస్తుల ఎమ్మెల్యే సహకారం ఎంతో ఉందన్నారు.. గ్రామ అభివృద్ధి కి దశల వారిగా నిధులు ఇస్తున్న ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు చెప్పారు.. ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు గ్రామస్తులు, మహిళా సంఘ సభ్యులు స్వాగతించి శాలువ తో సత్కరించారు.. కార్యక్రమంలో అధికారు లు, నాయకులు, ఆయా గ్రామల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## విత్తన, ఎరువుల దుకాణాల్లో ముమ్మర తనిఖీలు



**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** రానున్న వానకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదే శించారు. శనివారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల వ్యవసాయ అధికారులకు గూగుల్ మీట్ నిర్వహించి సాగు సన్నద్ధత, ఎరువుల నిల్వలు, ఇతర అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ముఖ్యంగా విత్తనాలు, ఎరువుల లభ్యతలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూడాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు తక్షణమే ప్రత్యేక తనిఖీ బృందాలను (స్క్వాడ్స్) ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో డీలర్ దుకాణాలను నిశితంగా పరిశీ లించాలని, స్టాక్ రిజిస్టర్లను నిల్వలతో సరిపోల్చాలని సూ చించారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే డీలర్ల లైసె న్సులు రద్దు చేయడమే కాకుండా, వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల విక్రయాలను నిరంతరం పర్యవేక్షించాలని అధి కారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ఎరువుల కొరత రా కుండా చూడటంతో పాటు, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు జరిగేలా పర్య వేక్షించాలని పేర్కొన్నారు. లాభాల కోసం కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారు లపై ఉక్కుపాదం మోపాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు రైతులకు సకాలంలో అందాలంటే 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' ప్రక్రియ అత్యంత కీలకమని తెలిపారు. ఈ నెల ఆఖరు నాటికి జిల్లాలోని ప్రతి రైతు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వంద శాతం రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని గడువు విధించారు. వ్యవసా య విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్య టించి డేటా సేకరణను వేగ వంతం చేయాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్, వ్యవసాయ, వ్యవసాయ విస్తరణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల ప్రదేశాన్ని సందర్శించి, పనులను పరిశీలించి

**గ్రీన్ మ్యాట్, త్రాగేనీళ్లు, మెడికల్ కిట్లు అంద జేసిన కన్నెపల్లి సర్పంచ్ మోర్లె పార్వతి**



**ఏప్రిల్ 25, సిర్పూర్(టి) నియోజకవర్గ ప్రతినిధి. ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూ ర్(టి) నియో జకవర్గంలోని కౌటాల మండల పరిధిలో ఉన్న కన్నెపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల ప్రదేశాన్ని సందర్శించి,జరిగే పనుల ను పరిశీలించిన కన్నెపల్లి సర్పంచ్ మోర్లె పార్వతి, ఉప సర్పంచ్ మోర్లె సమత అనంతరం వారు త్రాగునీరు,మెడికల్ ఇట్లు గ్రీన్ మ్యాట్ ఉపాధి హామీ కూలీలకు అందజేశారు. గ్రామంలో కొనసాగుతున్న పనుల నాణ్యత,కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యా లు,పనుల పురోగతి వంటి అంశాలను స్వయంగా చూస్తూ అవసరమైన సూచనలు చేశారు.ఉపాధి హామీ కార్మికులు విశ్రాంతి తీసుకునేందుకు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసి,తాగునీటి సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు.పని స్థలంలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే ఫస్ట్ ఎయిడ్ కిట్ గురించి కార్మికులకు అవగాహన కల్పించారు.గ్రామ అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న పనులు మరింత మెరుగు పర్చా లని సర్పంచ్ మోర్లే పార్వతి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ, వెంకటేష్, శ్రీరాములు, రాజశేఖర్, గణ పతి, శ్యాంరావ్, దివాకర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి




**ఖానాపూర్, ఏప్రిల్ 25 ( ప్రజా జ్యోతి ) :** నిర్మల్ జిల్లా కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆక్సిఫోర్డ్ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి రంజిత్ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, చదువు ఉంటే ఏదైనా సాధించగలుగుతారని, వేసవి సెలవుల్లో కూడ పై తరగతికి వెళ్లే పుస్తకాలు చదుకోవాలని, లైబ్రరీ కి వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పడెంట్ మునీర్, ఉపసర్పంచ్ కమ్మల లక్ష్మి స్వామి, విద్యార్థుల తల్లితండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాలు సద్వి నియోగం చేసుకోవాలి

**బాల కేంద్రం ఉచిత వేసవి శిక్షణ గోడపత్రికను విడుదల చేసిన కలెక్టర్ రాజర్షిషా**



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బాల కేంద్రం ఆధ్వ ర్యంలో విద్యార్థుల కోసం నిర్వ హించనున్న ఉచిత వేసవి శిక్ష ణ శిబిరం పోస్టర్లను కలెక్టర్ ఆ విష్కరించారు. ఈ నెల 27 నుండి మే 30 వరకు ప్రతి రో జు సాయంత్రం 4:30 నుండి 7:30 గంటల వరకు ఈ శిక్షణ తరగతులు జరుగుతాయని, కూచిపూడి, జానపద నృ త్యం, చిత్రలేఖనం, సంగీతం (లలిత, కర్ణాటక, హిందూ స్తానీ), వాయిద్య పరికరాలు (తబల, హార్మోనియం, పియానో), కుట్లు-అల్లికలు,మెహందీ వంటి అంశాలపై శిక్షణా అందించడం జరుగుతుందన్నారు. 5 నుండి 16 సంవత్సరాల లోపు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అనంతరం గత సంవత్సరం అక్టోబర్ 5వ తేదీన చెన్నైలోని సివెట్ కళాశాల మైదానంలో వరల్డ్ కరాటే మాస్టర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వ హించిన అంతర్జాతీయ కరా టే విన్యాసాల్లో ఆదిలాబాద్ జిల్లాకు చెందిన మాస్టర్లు మి ట్టు దత్తు, గాజుల జగన్నాథ్ రుషి పాల్గొని, 45 నిమిషాల పాటు నిరంతరాయంగా పంచ్‌లు కురి పించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సం పాదించి నందుకు గాను గిన్నిస్ బుక్ మెమెంటోను కలెక్టర్ వా రికి అంద జేసి ప్రత్యేకంగా అభి నందించారు.ఈ కార్యక్రమంలో ఇంటర్మీ డియట్ అధికారి గణేష్ జాదవ్, బాల కేంద్రం ప్ర తినిధులు మెట్టు రవి, ఇతర ట్రైనర్ లు, తదితరులు పాల్గొ న్నారు.

## బాసరలో సినీ దర్శకుడు హరీష్ శంకర్ ప్రత్యేక పూజలు



**బాసర ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ డైరెక్టర్ హరీష్ శంకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయానికి చేరుకున్న వేరిని ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో డైరెక్టర్ హరీష్ శంకర్ ప్రత్యేక కుంకుమార్చన పూజలు జరిపించి హారతి నిచ్చి ఆశీర్వదించారు. ఆశీర్వచనమండపంలో డైరెక్టర్ హరీష్ శంకర్ శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర అమ్మవారి విశిష్టతను ఆలయ అర్చకులు పండితులు ఆయనకు వివరించారు.

## అమ్మవారి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే పూజలు



**బాసర ఏప్రిల్ 25(ప్రజా జ్యోతి)** నిర్మల్ జిల్లాలో బాసర పుణ్యక్షేత్రంలో కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని శనివారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.మాజీ ఎమ్మె ల్యే మైనంపల్లి హనుమంతరావు అర్చకులు ప్రత్యేక కుంకు మార్చన పూజలు జరిపించి హారతి నిచి ఆశీర్వదించారు. ఆలయ ఆశివచనం మండపంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు శాలువాతో సత్కరించి అమ్మ వారి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట జిల్లా డీసీసీ వాయిస్ ప్రెసిడెంట్ రమేష్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## బాసరలో వేదా భారతి పీఠం ఆధ్వర్యంలో గోమాతకు హారతి



**బాసర ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)**నిర్మల్ జిల్లా బాసర పుణ్యక్షేత్రం లోని వేద భారతి పీఠం ఆధ్వర్యంలో ప్రతి శనివారం సాయంత్రం గోహారతి నిర్వహిస్తున్నారు ముందుగా గణపతి పూజ రుద్రా భిషేకం గోపూజ భజనలు నిర్వహిస్తున్నారు వచ్చిన భక్తులందరికీ అన్నదానం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్తులు బాసర గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# వేసవి శిబిరాలతో విద్యార్థి నుల్లో నైపుణ్యాల వెలికితీత

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)**విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతి భను వెలికితీసేందుకు వేసవి శిక్షణ శిబిరాలు చక్కని వేదిక లనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అ న్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక సంక్షేమ వారోత్సవా ల్లో భాగంగా శనివారం స్థానిక న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎం.జె.పి బాలికల పాఠశా ల, జూనియర్ కళాశాలలో తెలంగాణ వెనుకబడిన తరగ తుల సంక్షేమ నివాస విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల విద్యార్థినుల కోసం 15 రోజుల పాటు ఏర్పాటు చేసిన 'ఆర్ట్ స్పోర్ట్స్ సమ్మర్ క్యాం ప్-2026' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు క్రీడలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మా ట్లాడుతూ, విద్యార్థినుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి వేసవి శిబిరాలు చక్కని వేదికలన్నారు. స్వయం ఆసక్తితో ఈ శిబిరానికి హాజరైన సుమారు 400 మంది విద్యార్థినులను అభినందించారు. చదువుతో పాటు స్పో కెన్ ఇంగ్లీష్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, యోగా, వేద గణితం, వ్యక్తిత్వ వికాసం, క్రీడలలో శిక్షణ పొందడం ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నఈ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్మీ డియట్ ఫలితాల్లో ఎం.జె.పి పాఠశాలలు



సాధించిన ఉత్తమ ఫలితాలను ప్రశంసించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా టాపర్‌గా నిలిచిన విద్యార్థినిని ఉదాహరణగా చూపుతూ, ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ శిబిరంలో విద్యార్థినులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పౌష్టికాహారం, ఇతర వస తులు కల్పించాలని అధికా రులను ఆదేశించారు. పాఠ శాలలో అవసరమైన అత్యవ సర మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేస్తామని, వచ్చే విద్యా సంవత్సరం నా టికి పనులు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్సి ఒశ్రీధర్, డిపిఎం శోభారాణి, ప్రిన్సిపాల్ కీర్తి, డిఈ సమ్మీ రెడ్డి, సంబంధిత పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు అమ్మే వారి పై జిల్లా పోలీసుల ఉక్కు పాదం

**నకిలీ పత్తి విత్తనాల రాకెట్ బట్టబయలు**

**నకిలీ విత్తనలు అమ్మే నలుగు రు నిందితుల అరెస్ట్**

**150 నకిలీ విత్తన ప్యాకెట్లు, నగదు రూ. 60,000/-, ఒక ద్విచక్ర వాహానం**

**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** ఈరోజు బేల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమా వేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి వివరాలు వెల్లడిస్తూ. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశానుసారంగా శనివారంన విశ్వసనీయ సమాచారం మేరకు బేల పోలీస్ స్టేషన్ పరిధిలోని సాంగిడి గ్రామ శివారులో రోడ్డు ప్రక్కన కొంతమంది వ్యక్తులు నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్న ట్లు సమాచారం అందడంతో, వెంటనే బేల పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నారు. అనంతరం విత్తనాలు నకిలివా కాదా అని నిర్ధారించుటకు వ్యవసాయ శాఖ అధికారిని సంఘటనా స్థలానికి పిలిపిం చి పరిశీలించగా అవి నకిలివి అని తేలినవి. తనిఖీలలో నిందితుడు జిట్టావార్ కిషోర్ రెడ్డి అనే వ్యక్తి గుజరాత్‌కు చెందిన "నరేష్ క్రాప్ సైన్స్" కంపెనీలో కమిషన్ ఏజెంట్‌గా పనిచేస్తూ, అదే కంపనీ లో పని చేసే ధర్మేష్ కచ్చుడియా అనే వ్యక్తితో కలిసి కుట్ర పన్ని నరేష్ క్రా ప్ సైన్స్ కంపనీ 555 తో ఉన్న నిజమైన ప్రత్తి విత్తన ప్యాకెట్ ను -5" పే రుతో నకిలీ పత్తి విత్తనాలను తయారు చేసి విక్రయిస్తు న్నట్లు గుర్తించారు. గత రెండు నెలలుగా గుజరాత్ నుండి నవత ట్రాన్స్‌పోర్ట్ ద్వారా సుమారు 4,500 నకిలీ విత్తనాల ప్యాకెట్లు తెప్పించి, అందులో 4,000 ప్యాకెట్లను మహారాష్ట్రలో రక్తావర్ పవన్ ద్వారా, 350 ప్యాకెట్లను నవగరేకు నాల్, కుల్దీప్ టాక్రె ద్వారా రైతుల కు అసలైన విత్తనాలుగా నమ్మించి విక్రయించినట్లు విచారణలో వెల్లడైంది. తనిఖీ సమయంలో సంఘటనా స్థలంలో మిగిలిన 150 నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్లను స్వానం చేసుకున్నారు. నకిలీ విత్తనా ల విక్రయం ద్వారా వచ్చిన రూపాయలు 60,000/- నగదు, నింది తులు ఉపయో గించిన మొబైల్ ఫోన్లు, ఒక మోటార్ సైకిల్‌ను స్వాధీ నం చేసుకున్నారు. ప్యాకెట్లపై కంపెనీ పేరు, తయారీ తేదీ, పరీక్ష తేదీ, గడువు ఎం ఆర్ పి వంటి తప్పనిసరి వివరాలు లేకపోవడం




గమ నించారు. రెండు ప్యాకెట్లను నమూనాలు గా తీసుకొని పరీక్షకు పంపించి, మిగతా వాటి నిస్వాధీనం చేసుకున్నారు.

**ఈ కేసులో నిందితుల పూర్తి వివరాలు**

జిట్టావార్ కిషోర్ రెడ్డి, నివాసం: సాంగిడి గ్రామం, బేలా మండలం. (అదుపులో ఉన్నారు) .రక్తావర్ పవన్, నివాసం: ఝరి జామ్ని గ్రా మం, మహారాష్ట్ర (అదుపులో ఉన్నారు).నవగరే కునాల్, నివాసం: సాంగిడి గ్రామం (అ దుపులో ఉన్నారు).కుల్దీప్ టా క్రె, నివాసం: మణియార్పూర్ గ్రామం (అదుపులో ఉన్నారు) ధర్మేష్ కచ్చుడియా, నివాసం: గుజరాత్ ఈ నిందితులపై బేల పోలీస్ స్టేషన్‌లో క్రైం. నం. 94/2026 కింద యు/సెక్షన్ 318 (4), 316, 336, 61 3 (5) బిఎన్ ఎస్, సె క్షన్. 7 సీడ్స్ యాక్ట్ , 1966 ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్రపోషించిన బేల సబ్ ఇన్స్పెక్టర్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

**ప్రజలకు సూచన:**

రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని. విత్తనాల ప్యాకెట్లపై కంపెనీ పేరు, తయారీ తేదీ, గడువు, ఎంఆర్ పి వంటి వివరాలు ఉన్నాయో లేదో పరిశీలించాలని, అనుమానా స్పద విత్తనాలు లేదా వ్యక్తులు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని,నకిలీ విత్తనాల వల్ల రైతులకు భారీ నష్టం క లుగుతుందని, జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఆదిలాబాద్ రూరల్ సిఐ కె ఫణిదర్, ఎస్సై మధు కృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో పురోగతి సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)**ఇంటర్ ఫలితాల్లో పురోగతి సాధించా లని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లతో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లి మెంటరీ పరీక్షల నిర్వహణ, గత పరీక్షల ఫలితాలు, ఇతర అంశాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి దిశనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత పరీక్షల ఫలితాల్లో ఫలితాలు ఆశించిన స్థాయిలో లేకపోవ డంపై అసహనం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫలితాల్లో గణ నీయమైన మెరుగుదల ఉండాలని, గత సంవత్సరం కంటే మెరుగైన ప్రదర్శన కనబరచాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యా ర్థుల కోసం కళాశాలల వారీగా, సబ్జెక్టుల వారీగా ప్రత్యేక వ్యూహాలను రూపొందించాలని ఆదేశించారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి ఏసబ్జె క్టుల్లో ఎక్కువ మంది విద్యా ర్థులు ఫెయిల్ అవుతున్నారో గుర్తించి, ఆయా సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేలా పర్యవేక్షిం చాలని ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. విద్యాబోధనను పర్యవేక్షిం చేందుకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో కూడిన ప్రత్యేక ప్యానెల్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారిని ఆదేశించారు. ఈ ప్యానెల్ బృందాలు క్రమం తప్పకుండా కళాశాలలను సందర్శించి, బోధనా విధానాలను, విద్యార్థుల పురోగతిని పర్యవేక్షిస్తాయని తెలిపారు. అనంతరం కళాశాలల వారిగా ఫలితాలపై కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గణేష్ జాదవ్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## ఏజెన్సీ కోర్టు కేసులను త్వరగా పరిష్కరించాలి

**సబ్ కలెక్టర్ యువరాజ్ మరమ్మట్**



**ఉట్నూర్, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** ఏజెన్సీ కోర్టు సివిల్ ప్రొసీజర్ కేసులను త్వరగా పరిష్కరించాలని ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అన్నారు. శనివారం ఉదయం సబ్-కలెక్టర్ పర్యవేక్షణలో పనిచేస్తున్న ఉట్నూరులోని ఏజెన్సీ కోర్టు, 100 సివిల్ ప్రొసీజర్ కోడ్ (సీపీసీ ) కేసులను విచారణకు స్వీకరించింది. సబ్-కలెక్టర్ ఈ కేసులను సమీక్షించి, సంబంధిత పక్షాలకు న్యాయం జరిగేలా చూడటానికి సకాలంలో పరిష్కరించ డం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ప్రక్రియను వేగవంతం చేయడానికి, విచారణలలో పారదర్శకతను పాటించడానికి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు సబ్ కలెక్టర్ జారీ చేశారు. ఈ చొరవ, ఏజెన్సీ ప్రాంతంలో సమర్థవంతమైన కేసుల నిర్వహణకు, ఫిర్యాదుల వేగవంతమైన పరిష్కారానికి పరిపాలన యంత్రాంగం యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అధికారులు కేసులకు సంబంధించిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 'డిజిటల్' జనగణన

## సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా మీ వివరాలు మీరే నమోదు చేసుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** 'జనగణన–2026' ప్రక్రియలో అత్యంత కీలకమైన 'సెల్ఫ్ ఎ న్యుమరేషన్' (స్వయం నమో దు) విధానం నేటి (ఆదివారం) నుండి ప్రారంభం కానుందని జిల్లా కలెక్టర్ రాజర్షిషా తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో 'జనగణన– 2026' పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశాభివృద్ధికి దిక్సూచిగా నిలిచే 'జనగణన-2026' ప్రక్రియ లో అత్యంత కీలకమైన 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' విధానం నేటి నుండి ప్రారంభం కానుందని, జిల్లా ప్రజలందరూ ఈ డిజిటల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వర కు పౌరులు తమ వివరాలను వెబ్ పోర్టల్ లేదా మొబైల్ యాప్ ద్వారా స్వయంగా న మోదు చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. గతంలో జన గ ణన అధికారులు ఇంటింటికీ వచ్చి వివరాలు సేకరించేవా రని, అయితే ఈసారి సాంకేతి కతను జోడిస్తూ పౌరులే నేరుగా తమ సమాచారాన్ని సమర్పించే వెసులుబాటు కల్పించామని కలెక్టర్ తెలిపారు. దీనివల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, సమాచారంలో తప్పులు దొర్లే అవకాశం ఉండదని వివరించారు. ప్రజలు అధికారిక సెన్సస్ పో ర్టల్‌లో తమ మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయి, కుటుంబ సభ్యుల విద్య, వృత్తి, నివాస వసతులు వంటి కీలక అంశాలను పొందుపరచాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వివరాల నమోదు పూర్తయిన తర్వాత ఒక రిఫరెన్స్ నంబర్ లేదా క్యూఆర్ కోడ్ జనరేట్ అవుతుందని, తదుపరి దశలో గణన అధికారి ఇంటికి వచ్చినప్పుడు ఆకోడ్ చూపిస్తే సరిపోతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనివల్ల మళ్లీ మొదటి నుంచి వివరాలు చెప్పాల్సిన అవసరం ఉండదని, పౌరులు అందించే సమాచారం అత్యంత సురక్షితంగా, గోప్యంగా ఉంటుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన ఈ గణాంకాల ఆధారంగానే జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఖచ్చితమైన సమాచారాన్ని అం దించి దేశ భవిష్యత్తు నిర్మా ణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే ప్రగతి సాధ్యం



కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, ఆది లాబాద్ జిల్లాలో ఈ నెల 27 నుంచి మే 2వ తేదీ వరకు వారం రోజుల పాటు ప్రత్యేక కా ర్యక్రమాలను నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ప్రకటించారు. శనివారం కలెక్ట రేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యాచరణను రూపొందించి, అనాథ పిల్లలు, యువత, పసిబిడ్డల ఆరోగ్యం, భద్రతపై ఈ వారం రోజులు ప్రత్యేక దృష్టి సారించను న్నట్లు వివరించారు. ప్రణాళి కలో భాగంగా తొలిరోజైన ఏప్రిల్ 27న 18 ఏళ్లు నిండిన అనాథ, పాక్షిక అనాథ పిల్లలకు ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ నిర్వహించి, వారికి బ్యాంక్ ఖాతాలు, ఆధార్ కార్డులతో పాటు రూ. 5 లక్షల బీమా సౌకర్యం కల్పించే పి ఎం జె వై, హెల్త్ కార్డులను పంపిణీ చేయను న్నట్లు తెలిపారు. ఏప్రిల్ 28న బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన సదస్సులు, 29న సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల నిరోధంపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్ర మాలు నిర్వహిస్తారని, అదే రోజు ప్రతి గ్రామంలో 'బాల గ్రామసభలు' ఏర్పాటు చేసి చిన్న పిల్లల సమస్యలపై చర్చిం చనున్నారు. ఏప్రిల్ 30న అంగన్‌వాడీల ద్వారా అనాథ పిల్లల వివరాల సేకరణకు సమగ్ర సర్వే నిర్వహించను న్నారు. కార్యక్రమం చివరి దశలో మే 1వ తేదీన రిమ్స్ ఆసుపత్రిలో ప్రత్యేక 'హెల్ప్ డెస్క్'ను ఏర్పాటు చేసి, 0–5 ఏళ్ల పిల్లలకు సంపూర్ణ వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, మే 2వ తేదీన మాదకద్రవ్యాల వినియోగం ఎక్కువగా ఉన్న హాట్‌స్పాట్‌లను గుర్తించి అవ గాహన కల్పించడంతో పాటు, బడి మానేసిన యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ఇచ్చి తిరిగి వారిని విద్యామార్గంలోకి మళ్లించేలా చర్యలు చేపడతారని వివరించారు. ఈ ఏడు రోజుల కార్యక్రమాలను మండల, గ్రామ స్థాయి అ ధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని కలె క్టర్ అధికారులను ఆదేశిం చారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, జిల్లా సంక్షేమ అధి కారి మిల్కా ఆర్డీవోలు, తహ సీల్దార్లు, ఆర్బీఎస్కే బృందా లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సందేశంతో 'డోస్' షార్ట్ ఫిల్మ్ విడుదల

### పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




**ఆదిలాబాద్ బ్యూరో, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి)** సామాజిక అవగాహనకు దోహదపడే ఉద్దేశంతో రూపొం దించిన 'డోస్' అనే షార్ట్ ఫిల్మ్ పోస్టర్ ను ఈరోజు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలో ఉన్న సమస్యలను సృజనాత్మకంగా ప్రజలకు చేరవేసే సాధనంగా షార్ట్ ఫిల్మ్స్ కీలక పాత్ర పోషి స్తున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఇలాంటి ప్రయోగాలు చేయడం అభినం దనీయమని తెలిపారు. ఈ చి త్ర నిర్మాణానికి ప్రారంభం నుం చే సహకారం అందించిన షీ టీమ్ సభ్యులను ఎస్పీ ప్రత్యేకంగా ప్రశంసించారు. పోలీస్ శాఖ చేసే అవగాహన కార్యక్ర మాలు మరింత ఫలవంతంగా, ప్రజలకు చేరువగా ఉంటాయని అన్నారు. చిన్నస్థాయిలో నిర్మితమైనప్పటికీ, 'డోస్' షార్ట్ ఫిల్మ్ బలమైన సామాజిక సందేశాన్ని కలిగి ఉందని దర్శక బృందాన్ని అభినందించారు. ఈ చిత్రం ప్రేక్షకులను ఆలోచింపజేస్తూ, సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆదివారం ఉదయం 9 గంటలకు ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రజలందరూ ఈ షార్ట్ ఫిల్మ్‌ను వీక్షించి, తమ అభిప్రాయాల ను తెలియజేయాలని చిత్ర బృందం కోరింది. ఈ కార్యక్ర మంలో అర్జున్ లింగాల, క్లిక్స్ ఆఫ్ రవి, లింగాల సిద్ధార్థ, పసు పుల దేవిదాస్, సంతోష్, లోకే ష్, లోకల్ చంటి, తేజ స్విని, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని 61మంది కి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే :వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లాలోని కడెం మండలంలో 61మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,నిరుపేద ఆడబిడ్డలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం తోడుగా ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఉచిత బస్సు, మహిళా సంఘాల ద్వారా రుణాలు, ఆర్టీసీ బస్సుల కొనుగోలు కార్యక్రమాలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ ఎమ్మార్వో ఎంపీడీవో అధికారులు లబ్దిదారులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు మరణం బాధాకరం

**మాజీ మంత్రి జోగు రామన్న**



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)**జందాపూర్ గ్రామంలో రైతు సొప్పరి సాయి చెరువులో మునిగి మృతి చెందడం అ త్యంత బాధాకరమైన విష యం అని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. ఈ ఘటన గ్రామాన్ని తీవ్ర విషాదంలో ముంచిందని, కుటుంబ సభ్యు లకు ఇది తీరని లోటని పేర్కొన్నారు.శనివారం రిమ్స్ ఆసు పత్రిలో రైతు మృతదేహాన్ని జోగు రామన్న సందర్శించి, మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. యువ రైతు మరణం పట్ల తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు.ప్రభు త్వం వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి తగిన నష్ట పరిహారం అందించడంతో పాటు, బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కా కుండా చెరువులు, నీటి వనరుల వద్ద భద్రతా చర్యలు తీ సుకోవాలని అధికారులను కోరారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ, కుటుంబ సభ్యులకు త న ప్రగాఢ సానుభూతిని వ్య క్తం చేశారు. చెరువులో ఎడ్లకు నీరు త్రాగించేందుకు వెళ్లగా, ఒక్కసారిగా జారి పడటంతో రైతు నీటిలో మునిగి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## సిరికొండ ఎస్ ఐ గా ప్రణయ్ కుమార్

**స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**సిరికొండ, ఎప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**సిరికొండ నూతన ఎస్ ఐగా ప్రణయ్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సిరికొండ మండల కేంద్రంలో సిరికొండ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించడానికి గాదిగూడ మండలం నుంచి సిరికొండ మండలానికి బది లీపై వచ్చిన నూతన ఎస్సై ప్రణయ్ కుమార్ కి సిరికొండ పోలీస్ స్టేషన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి మిఠాయి లు తినిపించి శాలువాతో ఘ ణంగా సత్కరించి శుభాకాం క్షలు తెలుపుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎ స్సై ప్రణయ్ కుమార్ మాట్లాడుతూ అందరిని కలుపు కొని విధులు నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పం చుల సంఘం అధ్యక్షులు బొడ్డు దత్తాత్రి, కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షులు ఇమామ్, ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ ఇమామ్, సిరికొండ మైనార్టీ చైర్మన్ రంజాన్, సిరికొండ ఉప సర్పంచ్ రాజు, సుంకిడి సర్పంచ్ గణపతి, రాంపూర్ సర్పం చ్ ప్రవీణ్, సోన్ పల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, జెల్లా భూమన్న, గజానంద్, రామారావు, సంజీ వ్, ఎల్లయ్య, పతి రవి, సిరి కొండ గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేవాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 62 ద్విచక్ర వాహనాల తనిఖీ, 10 ద్విచక్ర వాహనాలు, ఒక కార్ స్వాధీనం
- రూ 50 వేల విలువైన కలప స్వాధీనం, ఒక కేసు నమోదు
- 62 లీటర్ల మద్యం స్వాధీనం, నాలుగు ఎక్సైజ్ కేసుల నమోదు
- అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు
- ప్రజల సంరక్షణ, భద్రతకై కమ్యూనిటీ కాంటాక్ట్ల నిర్వాహణ
- 100మంది సిబ్బందితో ఉదయం 5 గంటల నుండి 9 వరకు తనిఖీలు
- అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25,( ప్రజా జ్యోతి)**ప్రజల రక్షణ, సంరక్షణ సక్ర మంగా నిర్వహించడానికి క మ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్)లను నిర్వహించడం జరుగుతుందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. తలమడుగు మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఉదయం ఐదు గంటల నుండి 9 గంటల వరకు 100 మంది సిబ్బందితో కమ్యూని టీ కాంటాక్ట్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 62 ద్వి చక్ర వాహనాలు తనిఖీ చేయగా, సరైన ధ్రువపత్రాలు లేన టువంటి 10 ద్విచక్ర వాహనాలను, ఒక కారును స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్నటువంటి 15వేల రూపాయల చలాన్లను ప్రజలు చె ల్లించారు. ఈ సందర్భంగా డీ ఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ రోడ్డు భద్రత "అరైవ్ అలైవ్" లో భాగంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలను నడపాలని సూచించారు. ప్రజలు యువత వాహనాలలో ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. అదేవిధంగా గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అక్రమంగా కలప నిలువ ఉంచిన ఒక కేసు నమోదు చేయడం జరిగిందని, దాదాపు 50 వేల రూపాయల విలువైన కలప స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సీసీ టీవీ కెమెరాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వాటి ఏర్పాటు కు కృషి చేయాలని తెలిపారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సోషల్ మీడియా ప ట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ మావల ఎస్ హెచ్ ఓ రాహుల్ కాం త్, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, రూరల్ సీఐ కె ఫ ణిదర్, ఇచ్చోడ రూరల్ సీఐ సిహెచ్ రమేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఇన్ చంద్రశేఖర్, తలమ డుగు ఎస్ఐ రాధిక, రూరల్ ఎస్సై విష్ణువర్ధన్, ఎస్సైలు మ నీష్, విష్ణు ప్రకాష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచిత సమ్మర్ క్యాంప్

- పోలీసులు మీకోసంలో భాగంగా సమ్మర్ క్యాంప్ ఏర్పాటు
- మే 4 నుండి 30 వరకు ఉచిత సమ్మర్ క్యాంపు నిర్వహణ
- ఆదిలాబాద్, నార్నూర్, బోథ్ ఇంద్రవెల్లి, ఇచ్చోడ 5 చోట్ల నిర్వహించనున్న సమ్మర్ క్యాం ప్
- యోగ, కరాటే, పిఈటి, టేబుల్ టెన్నిస్, ఆర్చరీ, కబడ్డీ, వాలీబాల్ క్రీడాంశాలలో సమ్మ ర్ క్యాంపు నిర్వహణ
- ఈరోజు నుండి దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్లలో రిజిస్ట్రేషన్
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)**పాఠశాలలో చదువుతున్న రెం డవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు పోలీసులు మీకోసంలో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఉచితంగా సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఆదిలాబా ద్ జిల్లాలోని పోలీసుల ఆధ్వ ర్యంలో మొట్టమొదటిసారిగా ప్రారంభమైన ఈ సమ్మర్ క్యాం పు నిర్వాహణ రెండవ సంవ త్సరం లో సైతం కొనసాగు తుంది. పాఠశాల విద్యార్థుల కు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు పోలీసు ఏ ఆ ర్ హెడ్ క్వార్టర్స్ అదిలాబాద్, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, నార్నూర్, బోథ్ పోలీస్ స్టేషన్ లో ఏక కాలంగా మే 4 నుండి 30 వరకు సమ్మర్ క్యాంప్ ఉచితంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ తె లిపారు. కనీసంగా రెండవ త రగతి నుండి పదవ తరగతి వరకు వరకు చదువుతున్న వి ద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపు లో పాల్గొనవలసిందిగా తెలి పారు. పాల్గొనవలసిన విద్యా ర్థిని విద్యార్థులు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో ఈనెల 30వ తేదీ లోపు తమ పేర్లను రిజి స్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపులో పోలీసులు విద్యార్థినీ విద్యార్థులకు కరాటే, యోగ, పి ఈ టి, వాలీబాల్, కబడ్డీ తో పాటుగా ఈ సంవత్సరం నూతనంగా టేబుల్ టెన్నిస్, ఆర్చరీ లాంటి క్రీడాంశాలలో శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. ఉత్సాహం ఉన్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొనవల సిందిగా సూచించారు. 5 ప్రాం తాలలో నోడల్ అధికారిగా రిజర్వ్ ఇన్స్పెక్టర్డి వెంకటి– (8712659961) ఉండనున్నారని తెలిపారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన



శాంతినగర్ గందేవార్ తోట లో కొత్త ట్రాన్స్ఫారం ఏర్పాటు





ప్రజాజ్యోతి

19 Apr 2026 - Page 9

**శాంతినగర్ లో రాత్రి వేళ లో విద్యుత్ అంతరాయం**

అదిలాబాద్ టౌన్ ఏప్రిల్ 18 ( ప్రజా జ్యోతి ) అదిలాబాద్ పట్టణం వార్డ్ నెంబర్ 34 శాంతినగర్ గంధేవార్ తోటలో గత వారం రోజుల నుండి రోజు రాత్రి వేళ సుమారు 10నుంచి 12 మధ్య కరెంటు పోతుంది. కరెంట్ రావడానికి 2 గంటల సమయం పడుతుంది.దీంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. చిన్నపిల్లలు పడుకోవడానికి చాలాకష్టంగా ఉందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా జ్యోతి ఏఈ కిరణ్ తో చరవాణిలో మాట్లాడగా మీ గంధేవార్ తోటలో ఒకే ట్రాన్స్ఫర్ ఉండడం వల్ల వేసవిదృష్ట్యా ఏసీలు నడవడం వల్ల ఎక్కువ గా విద్యుత్ వినియోగించడం వల్ల ట్రాన్స్ఫార్మర్ ఎక్కువ పడి ఫీజులు జంప్ అవుతున్నాయని కరెంట్ పోతుందని అన్నారు. ఇంకో ట్రాన్స్ఫర్ వేస్తే కానీ ఈ సమస్య తీరదని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇంకొక కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యను తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు.

**అదిలాబాద్ టౌన్, ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )** ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్ గంధే వార్ తోటలో రాత్రివేళ విద్యుత్ అంత రాయం అనే శీర్షిక ఈ నేల 19వ తారీఖు నాడు ప్రజా జ్యోతిలో ప్రచురితమైంది. దీనికి అధికారులు, కౌన్సిలర్ స్పందించి, విద్యుత్ సమస్యను తీరుస్తామన్నారు. అలాగే ప్రజా జ్యోతి వార్డ్ నెంబర్ 34 స్థానిక కౌన్సిలర్ నజీర్ అహ్మద్ తో మాట్లాడగా అతను వెంటనే స్పందించి దీనికి శాశ్వత పరిష్కారం గా కొత్త ట్రాన్స్ఫారం ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు రోజులలోనే శనివారం రోజున శాంతినగర్ గందే వార్ తోటలో కొత్త ట్రాన్స్ఫారంను ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయ సమస్యను తీర్చారు. దీనికి కాలనీ వాసులు ఆనందంతో స్థానిక కౌన్సిలర్ నజీర్ కు, అలాగే ప్రజా జ్యోతి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పందిరిలొద్దిలో వైభవంగా ముగిసిన 'శ్రీ గురు చరిత్ర' సప్తహా





**ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 25, (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ గ్రామీణ మండల పరిధిలోని పందిరిలొద్ది గ్రామం లో గత ఏడు రోజులుగా కొన సాగుతున్న 'శ్రీ గురు చరిత్ర' సప్తహ ప్రవచన కార్యక్రమాలు శనివారం అత్యంత వైభవంగా ముగిశాయి. మాధవి అశోక్ గురు (మామిడిగూడ) పర్య వేక్షణలో జరిగిన ఈ ఆధ్యాత్మి క వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పల్లకీ సేవ, భజన కోలాహలం శనివారం ముగింపు వేడుకల సందర్భంగా గ్రామంలో శ్రీ గురు దత్తా త్రేయ స్వామి వారి పల్లకీ సేవ నిర్వహించారు. భజన బృం దాల కీర్తనలు, మంగళ వాయిద్యాలతో పందిరిలొద్ది పుర వీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా ఎర్మా శేఖు పటేల్ గారు మాట్లాడుతూ శ్రీ గురు చరిత్ర విశిష్టతను వివరించారు. దత్తాత్రేయ స్వామి మహి మలు, వారు చూపిన ధర్మ మార్గం మానవాళికి దిశాని ర్దేశం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సిడమ్ కృష్ణ మహజన్, ఎర్మా రాహుల్, యెర్మా జాంగు పటేల్, సిడమ్ సోనే రావు, గెడమ్ నాగోరావ్, కుమ్ర సోనేరావ్, పెందూర్ భీ మ్రావ్, పెందూర్ వెంకట్, సి డాం శాంతోస్ తదితరులు పా ల్గొని పల్లకీ సేవ, సేవా కార్య క్రమాల్లో చురుగ్గా పాలుపంచు కున్నారు.సప్తహ పారాయణ విధానం – అన్నదాతల వివరా లు,కోరిన కోర్కెలు తీరడానికే కాకుండా, మనశ్శాంతి, ఆధ్యా త్మిక ఉన్నతి కోసం భక్తులు 7 రోజుల పాటు (సప్తహ) ఈ క్రిం ది క్రమంలో పారాయణ నిర్వ హించారు. ప్రతిరోజూ భక్తులకు అన్నదాన సౌకర్యం కల్పించిన అన్నదాతల వివరాలు ఇలా ఉన్నాయి. మొదటి రోజు: 1 నుండి 9 అధ్యాయాలు (అన్నదాత: ఎర్మా శేఖు పటేల్ మరియు కుటుంబ సభ్యులు) రెండవ రోజు: 10 నుండి 21 అధ్యాయాలు (అన్నదాత: సిడమ్ సోనేరావు, కుటుంబ సభ్యులు), మూడవ రోజు: 22 నుండి 29 అధ్యాయాలు (అ న్నదాత: పెందూర్ భీమ్రావ్, కుటుంబ సభ్యులు)నాలుగవ రోజు: 30 నుండి 35 అధ్యా యాలు (అన్నదాత: ఉయిక మారుతి కుటుంబ సభ్యులు) ఐదవ రోజు: 36 నుండి 38 అ ధ్యాయాలు (అన్నదాతలు: తోడసం మారు, సోనేరావు, నాగోరావ్, సాయికుమార్, మ హాదేవ్ కుటుంబ సభ్యులు )ఆరవ రోజు: 39 నుండి 43 అధ్యాయాలు (అన్నదాత: కుమ్ర సోనేరావు మొకాశి, కుటుంబ సభ్యులు)ఏడవ రోజు: 44 నుండి 52 అధ్యా యాలు (అన్నదాత: పందిరి లొద్ది గ్రామ ప్రజలు)నియమ నిష్టలు,పారాయణ సమయంలో భక్తులు బ్రహ్మచర్యం పాటించడం, సాత్విక ఆహారం తీసుకోవడం, నేలపై శయ నించడం వంటి కఠిన నియ మాలను పాటించారు. మాధవి అశోక్ గురు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఏడు రోజుల ఆధ్యాత్మిక ఉత్సవం పందిరి లొద్ది, చుట్టుపక్కల గ్రామస్తులలో భక్తి చైతన్యాన్ని నింపింది.

## రెండేళ్లలో మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.. రైతులతో కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనలో భాగంగా సిరిసిల్ల నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ధాన్యం రాశుల వద్ద ఆగి రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రభుత్వం వడ్లు కొంటే మద్దతు ధర, బోనస్ ఇవ్వాల్సి వస్తుందని కొనటం లేదని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రాలకు వడ్లు తీసుకొస్తే ఇప్పటివరకు ఒక్క గింజ కొన్న పాపానపోలేదని..రైస్ మిల్ కేటాయించపోతే ఎవరు కొనాలి..? ఎలా తూకం వేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళారులకు అప్పగిస్తే వాళ్లు ఇంత కమిషన్ ఇస్తారు.. అందుకే కొనకుండా వదిలేశారన్నారు. . రైతుబంధు అని చెప్పి అది కూడా ఇవ్వడం లేదు. సిరిసిల్లలో అధికారులను అడిగితే 1000 క్వింటాళ్లు కూడా వడ్లు కొనలేదని అంటున్నారు. అకాల వర్షం వచ్చి ధాన్యం తడిసిపోయి పాడైపోతుందని రైతులు టార్పలిన్ కవర్లు కొని కప్పుకుంటున్నారు. ఇంత దౌర్భాగ్యమైన ప్రభుత్వం ఎక్కడా చూడలేదని కేటీఆర్ మండిపడ్డారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయాలి.. లేదంటే మేము రోడ్డెక్కుతామని కేటీఆర్ రైతులకు భరోసానిచ్చారు. రెండేళ్లలో మళ్లీ మన ప్రభుత్వం వస్తుంది.. ఆ తర్వాత రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ పునరుద్ఘాటించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నెలాఖరులోగా లబ్దిదారులకు అందించాలి

**పెద్దపల్లి :** జిల్లాలోని రామగుండం మండలంలోని జంగాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నెలాఖరులోగా లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. శనివారం రామగుండం మండలంలోని జంగాలపల్లిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అదనపు కలెక్టర్ అరుణశ్రీ తో కలిసి పరిశీలించి, అక్కడి మౌలిక వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల వద్ద నీరు, విద్యుత్, రహదారులు తదితర ప్రాథమిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాలని స్పష్టం చేశారు. అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగాలపల్లి, పాములపేటలో ప్లాట్లు పొందిన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇళ్లను కూడా మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రామగుండం మండలంలోని న్యూ మారేడుపాకలో ఆర్ అండ్ ఆర్ కాలనీ పరిశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, రామగుండం తహసీల్దార్ రవీందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీకి రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని దళిత మహిళల ఆందోళన

**చిగురుమామిడి :** రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం తోపాటు అధికార పార్టీకి కొమ్ముకాస్తున్న అధికారులు న్యాయం చేయడం లేదని వారి తీరుపై మహిళ రైతులు రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. మహిళా రైతులు మాట్లాడుతూ చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని లక్ష్మీ అనే మహిళ తన వ్యవసాయ భూమి సర్వే నెంబర్ 735, 736/ఈ వ్యవసాయ భూమి పక్కన మరో రైతు కూతురు రవీందర్ రెడ్డి అనుమతి లేకుండా వారం రోజుల క్రితం వ్యవసాయ బావి మొదలుపెట్టి ఈనెల 19న సైడ్ బోర్లు వేశారని పేర్కొన్నారు. దీంతో బాధిత మహిళ లక్ష్మీ రెవెన్యూ కార్యాలయం అధికారులకు ఫిర్యాదు చేయగా తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ, జీపీవో వెళ్లి పరిశీలించి లారీని సీజ్ చేసి నామమాత్రపు జరిమానా విధించారని ఆరోపించారు. అయినప్పటికీ బావిలో ఉన్న సైడ్ బోర్లను తొలగించలేదని, దీంతో 3.22 ఎకరాల వరి పంట పూర్తిగా ఎండిపోయిందని బాధితులు వాపోయారు. అక్రమంగా బావిని తవ్విన లారీని సీజ్ చేయాలని, సైడ్ బోర్లను తొలగించాలని, ఎండిన వరి పంటకు నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు.